11th YEAR ANNIVERSARY CELEBRATING

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి 11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 82 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శుక్రవారం 28 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :9 ISSUE : 82 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA FRI 28 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




# స్వామికి అప్రతిష్ఠ తెచ్చే ఏ పనీ చేయను...
# ఎవరినీ చేయనివ్వను

- అమరావతిలో శ్రీవారి ఆలయ విస్తరణ పనులకు శంకుస్థాపన
- రూ.260 కోట్లతో రెండు దశల్లో అభివృద్ధి ప్రణాళిక
- రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని టీటీడీకి సీఎం ఆదేశం
- రాజధానికి భూములిచ్చిన రైతులకు చంద్రబాబు ధన్యవాదాలు
- గత ప్రభుత్వంలో ఆలయ అభివృద్ధికి ఆటంకాలు కలిగాయని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:రాజధాని అమరావతిలోని వెంకటపాలెం వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని తిరుమల తరహాలో అత్యద్భుతంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రూ.260 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఆలయ విస్తరణ పనులకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. ఈ బృహత్తర కార్యాన్ని రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజధాని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయ విస్తరణ పనులను రెండు దశల్లో పూర్తి చేయనున్నారు. తొలి దశలో రూ.140 కోట్లతో ఆలయం చుట్టూ ప్రాకారం, ఏడంతస్తుల మహారాజగోపురం, ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, ఆంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్ వంటి నిర్మాణాలు చేపడతారు. ఇక రెండో దశలో రూ.120 కోట్లతో శ్రీవారి ఆలయ మాడ వీధులు, అప్రోచ్ రోడ్లు, భారీ అన్నదాన సముదాయం, యాత్రికుల విశ్రాంతి భవనాలు,

వివరాలు 2లో..

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేశాం...
### దళారులను నమ్మి మోసోవద్దు

- రాష్ట్రంలో ఇప్పటివరకు 8.22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- రైతుల ఖాతాల్లోకి ఇప్పటికే రూ. 1713 కోట్లు జమ
- ధాన్యం కొనుగోలు చేసిన 4-6 గంటల్లోనే నగదు చెల్లింపు
- గత ప్రభుత్వ బకాయిలు రూ. 1674 కోట్లు చెల్లించిన కూటమి సర్కార్
- దళారులపై రైతులను అప్రమత్తం చేసిన మంత్రి నాదెండ్ల



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేశామని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరకే ధాన్యం అమ్ముకోవాలని సూచించారు. గురువారం విజయవాడలోని సివిల్ సప్లైస్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నేటి వరకు 8,22,000 మెట్రిక్

వివరాలు 2లో..

## శ్రీవారి సేవకులుగా వైద్య నిపుణులు...
## టీటీడీపై సీఎం చంద్రబాబు సమీక్ష




- నలుదిశలా తిరుమల ఆధ్యాత్మిక వైభవాన్ని చాటాలని సీఎం చంద్రబాబు ఆదేశం
- రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో తిరుమల తరహా విధానాలు అమలు చేయాలని సూచన
- వైద్య నిపుణులను శ్రీవారి సేవకులుగా ఆహ్వానించి సేవలు వినియోగించుకోవాలని దిశానిర్దేశం
- వైకుంఠ ఏకాదశికి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని టీటీడీకి స్పష్టం
- పురాతన ఆలయాల జీర్ణోద్ధరణ, కొత్త ఆలయాల నిర్మాణంపై ప్రత్యేక ప్రణాళిక

వివరాలు 2లో..

## బంగాళాఖాతంలో 'దిట్వా' తుపాను...

- శనివారం నాటికి దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరంపై ప్రభావం చూపే సూచన
- తమిళనాడులో భారీ నుంచి అతి భారీ వర్షాల హెచ్చరిక
- ప్రధాన పోర్టుల్లో ప్రమాద హెచ్చరికలు జారీ.. మత్స్యకారులు అప్రమత్తం



పెన్ పవర్ డెస్క్:నైరుతి బంగాళాఖాతంలో, శ్రీలంక తీరానికి సమీపంలో ఏర్పడిన వాతావరణ వ్యవస్థ గురువారం తీవ్ర వాయుగుండంగా బలపడింది. ఇది గురువారం సాయంత్రానికి తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

వివరాలు 2లో..

## ఆన్‌లైన్ కంటెంట్‌పై బాధ్యత ఉండాల్సిందే



- ఆన్‌లైన్ కంటెంట్‌కు జవాబుదారీతనం తప్పనిసరి అన్న సుప్రీంకోర్టు
- సొంత ఛానల్ ఉందని బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదని కీలక వ్యాఖ్యలు
- యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా వివాదంపై విచారణ
- వినియోగదారుల కంటెంట్ నియంత్రణపై కేంద్రానికి ఆదేశాలు
- నిబంధనల రూపకల్పనకు నాలుగు వారాల గడువు

వివరాలు 2లో..

## పవన్ కల్యాణ్‌వి తెలివితక్కువ మాటలు



- కోనసీమకు తెలంగాణ నేతల దిష్టి తగిలిందన్న పవన్ కల్యాణ్
- పవన్‌వి తెలివితక్కువ మాటలంటూ జగదీష్ రెడ్డి కౌంటర్
- మా దిష్టి కాదు, ఏపీ వాళ్ల దిష్టే హైదరాబాద్‌కు తగిలిందన్న జగదీశ్
- మెదడు వాడకుండా మాట్లాడేవాళ్లు డిప్యూటీ సీఎంలయ్యారంటూ విమర్శ
- రెండు రాష్ట్రాల మధ్య రాజకీయ దుమారం రేపిన 'దిష్టి' వ్యాఖ్యలు

వివరాలు 2లో..

## ప్రపంచానికే ఆదర్శం మన యువత..
## వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది

- భారత జెన్-జెడ్ యువతపై ప్రధాని మోదీ ప్రశంసలు
- వారి ఆత్మవిశ్వాసం ప్రపంచానికే ఆదర్శమన్న ప్రధాని
- అంతరిక్ష రంగంలో 300కు పైగా స్టార్టప్‌ల ఏర్పాటు
- దేశంలో 1.5 లక్షల స్టార్టప్‌లతో మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్
- యాప్‌ల నుంచి డీప్-టెక్ వైపు యువత అడుగులు

పెన్ పవర్ డెస్క్:భారత యువత, ముఖ్యంగా జెన్–జెడ్ తరం వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్–I'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా

వివరాలు 2లో..



### స్వామివారి విషయంలో ఏ తప్పు చేయలేదు..
## పాలీగ్రాఫ్ టెస్టుకు నేను సిద్ధం

- శ్రీవారి లడ్డూ నెయ్యి వివాదంపై స్పందించిన వైవీ సుబ్బారెడ్డి
- పాలీగ్రాఫ్ పరీక్షకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టీకరణ
- ఆలయాలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆరోపణ
- సిట్ దర్యాప్తు జరుగుతుండగా తప్పుడు ప్రచారం తగదని మీడియాకు హితవు

వివరాలు 2లో..



## మతం ఏదైనా మానవత్వం మర్చిపోకూడదు

- మంగళగిరిలో నూర్ మసీద్‌ను ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్
- మతం కంటే మానవత్వమే గొప్పదని కీలక వ్యాఖ్యలు
- భవిష్యత్ అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని పిలుపు
- రాష్ట్ర, దేశాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని సూచన



పెన్ పవర్ డెస్క్:మతం ఏదైనా మానవత్వాన్ని ఎన్నడూ మరవకూడదని, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన సేవ అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యువత భవిష్యత్ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, రాష్ట్ర, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన

వివరాలు 2లో..




# అమరావతికి చట్టబద్ధతుఅనిశ్చితి నుండి భవిష్యత్తు నిర్మాణంకు

అమరావతి రాజధాని ప్రశ్న ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఎంతకాలం వెంటాడిందో చెప్పడం కష్టం. రాజకీయాల అస్తవ్యస్త గమనంలో, ప్రజల ఆశలుఆందోళనలుఅసహనాలు అనిశ్చితి అన్నీ కలిసిపోయి ఒక భావోద్వేగ తుఫానుగా మారిన విషయం అందరికీ తెలిసిందే. రాజధాని అంటే కేవలం ఒక ప్రదేశం కాదుబీ అది ఆ రాష్ట్ర పునర్నిర్మాణ యాత్రకు తొలి అడుగు, ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక, భవిష్యత్ తరాలకు ఇచ్చే హామీ. ఈ నేపథ్యంలో ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు చేపట్టిన చర్యలు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లోకంలో కొత్త వెలుగుదీపంలా మెరవడం సహజం.

**అయోమయానికి తెరదించే చట్టబద్ధత**

డిసెంబర్ పార్లమెంటు సమావేశాల్లో "అమరావతి రాజధాని బిల్లు" ప్రవేశపెట్టబడ బోతున్నది అన్న సంకేతాలు రాష్ట్రవ్యాప్తంగా ఆశ కిరణాలను విస్తరించాయి. ఎన్నేళ్లుగా కొనసాగుతున్న అనిశ్చితి వాతావరణయిపెట్టుబడిదారుల్లో అభద్రతురైతుల్లో భయయిప్రజల్లో కలత ఇవన్నీ చట్టపరమైన రక్షణ రూపంలో తొలగిపోయే అవకాశం కనిపిస్తోంది. శాశ్వత రాజధాని చట్టబద్ధత పొందడం అనేది కేవలం పరిపాలనా నిర్ణయం కాదుబీ అది ప్రజల మనోవ్యథలకు ఓదార్పు, వారి నమ్మకానికి మళ్ళీ బలమిచ్చే రాజకీయ నీతి.

**రైతుల త్యాగాలకు గౌరవం**

అమరావతి పేరును ప్రస్తావించినప్పుడు తొలి గుర్తుకు వచ్చేది రైతులే. తమ భూములను వ్యక్తిగత ఆస్తిగా కాక, రాష్ట్ర నిర్మాణానికి పునాది రాయిగా సమర్పించిన వారు ఏం అనుభవించారో ఆకాశానికే తెలుసు. మూడు రాజధానుల ప్రతిపాదన వారి త్యాగాలను ప్రశ్నార్థకంలో నిలబెట్టి, ఆశల్ని మబ్బులా చుట్టేసింది. అయినా వారు వెనుకడుగు వేయలేదు. ప్రజాస్వామ్యంలో "అధికారమే కాదుఅధికారం తీసుకునే నీతీ ఉండాలి" అనే భావాన్ని

**వారి పోరాటం గుర్తు చేసింది.**

అమరావతి బిల్లుతో కేంద్రం వారి త్యాగాలకు చట్టరూపం ఇస్తోంది. ఇది రైతుల విజయమే కాదుబీ రాష్ట్ర ఆత్మ విశ్వాసం తిరిగి పుట్టుకొస్తున్న క్షణం.

**రాజకీయ స్థిరత్వానికి చట్టమే బలమైన అండ**

గత దశాబ్దం ఏపీలో పెట్టుబడులకు అత్యంత గండికొట్టిన అంశం 'రాజధాని మార్పు' అనే పదమే. దాని ప్రభావం పరిశ్రమల నుంచి విద్యాసంస్థల వరకు ప్రతి రంగాన్ని తాకింది. రాష్ట్రానికి ఎంచుకున్న దారి ఎప్పుడైనా ఒక రాజకీయ నిర్ణయంతో మారిపోతుందన్న భయం నిరుద్యోగం, పెట్టుబడుల కొరత, అవిశ్వాసయఅన్నింటికి దారితీసింది.

**ఈ నేపథ్యంలో అమరావతికి చట్టబద్ధత ఇవ్వడం అనేది:**

- పరిపాలనకు స్థిరత్వం
- పెట్టుబడిదారులకు భరోసా
- రాష్ట్రానికి దీర్ఘకాల దృష్టి
- అభివృద్ధికి వేగం

అని చెప్పాలి.

**అరుదైన కానీ అత్యవసరమైన చట్ట గుర్తింపు**

దేశ చరిత్రలో ఇప్పటివరకు ఏ రాష్ట్ర రాజధానికీ ప్రత్యేక చట్టబద్ధ గుర్తింపు ఇవ్వలేదు. అమరావతికి ఆ గౌరవం దక్కబోతున్నది అంటే అది కేవలం రాజ్యపాలనా విషయం కాదు ఇది ప్రజాబలాన్ని, రైతుల నిబద్ధతను, రాష్ట్ర ఆత్మస్థైర్యాన్ని గుర్తించిన నిర్ణయం.

**ఇది రాజధానికి "శాశ్వత బీమా".**

ఇది భవిష్యత్తు రాజకీయాలు రాజధానిని వాడుకునే అవకాశం లేకుండా చేసే న్యాయరక్షణ.

**విమర్శలను ఎదుర్కొనే వాస్తవం**

అమరావతి చట్టబద్ధతపై కొందరు ప్రశ్నలు లేవనెత్తుతారు.
"రాష్ట్రాలకు స్వతంత్రాధికారం దెబ్బతింటుందా?"
"భవిష్యత్తులో మార్పులు అసాధ్యమవుతాయా?"
"ఇది రాజకీయ ప్రయోజనాల కోసమా?"
అయితే ఈ ప్రశ్నలన్నింటినీ మించి నిలబడేది ఒక వాస్తవయ
అమరావతి నిర్మాణం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు అవసరమైన శాశ్వత పెట్టుబడి.రాజకీయ ప్రయోగాల నష్టాలు ఏపీలో ఇప్పటికే స్పష్టంగా కనిపించాయి. ఆ ప్రయోగాల పునరావృతాన్ని నిరోధించడం ప్రజాస్వామ్య రక్షణకు తప్పనిసరి.

**కేంద్రురాష్ట్ర సమన్వయంతో పునర్జన్మ**

టిడిపి - ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం అమరావతి భవితవ్యాన్ని మళ్లీ స్థిరపరిచింది. సిఆర్డిఏ నుంచి కేంద్రానికి పంపిన వివరాలు, అటార్నీ జనరల్ నివేదిక, న్యాయశాఖ-హోం శాఖ పరిశీలనలు, క్యాబినెట్ ఆమోద ప్రక్రియుఇవి అన్నీ కేంద్రం ఈ విషయంలో చూపుతున్న అత్యంత శ్రద్ధకు నిదర్శనం.

**పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందిన రోజు**

అది కేవలం చట్టం ఆమోదం మాత్రమే కాదు.
అది ఆంధ్రప్రదేశ్‌కు రాజకీయ స్థిరత్వం పునర్నిర్మాణం,
అమరావతి రైతుల పోరాటానికి సంఘటనాత్మక గౌరవం,
మొత్తం రాష్ట్రానికి అభివృద్ధి కొత్త అధ్యాయం.

**చివరిగా అమరావతికలల నుండి నిజ జీవితానికి సంబంధించిన అంశం**

అనిశ్చితి ఎన్నాళ్ళు ఎగసిపడినా, ఆశ అనే వెలుగు చివరికి విజయం సాధిస్తుంది.
అమరావతికి చట్టబద్ధత ఇవ్వడం ఆంధ్రప్రదేశ్‌కు కేవలం శుభవార్త కాదు.
ఇది రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టే ప్రజాస్వామ్య విజయం.
కలతను తొలగించి, కలను నిజం చేసే చారిత్రాత్మక తీర్పు.
అమరావతి ఇక వివాదం కాదు
ఎప్పటికీ నిలిచే రాజధాని.
ఇక సందిగ్ధం కాదు భవిష్యత్ తరాలకు అందే సమగ్ర హామీ.
ఈ నిర్ణయం ఒక ప్రాంతానికి మాత్రమే కాదు, ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవానికి ప్రజలకు కూడా...

# ప్రపంచానికే ఆదర్శం మన యువత.. వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది

- మొదటి పేజి తరువాయి

మోదీ మాట్లాడుతూ... "మన యువత, మన జెన్-జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు. వారి ఆత్మవిశ్వాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలకు స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు. భారత ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రైవేటుకు తెరిచినప్పుడు, మన యువత ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుందని ఆయన గుర్తుచేశారు.దేశంలో ప్రైవేట్ అంతరిక్ష విప్లవానికి యువత ఉత్సాహమే కారణమని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం 300కు పైగా స్పేస్ స్టార్టప్‌లు భారత అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ స్టార్టప్‌లలో చాలా వరకు పరిమిత వనరులతో చిన్న బృందాలుగా ప్రారంభమైనప్పటికీ, ఉన్నత శిఖరాలకు చేరాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాయని కొనియాడారు.గత దశాబ్ద కాలంలో దేశంలో స్టార్టప్ విప్లవం వచ్చిందని, భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని మోదీ నొక్కిచెప్పారు. దేశంలో 1.5 లక్షలకు పైగా రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయని, ఇవి కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి కూడా పుట్టుకొస్తున్నాయని వివరించారు. ఫిన్‌టెక్, అగ్రిటెక్, హెల్త్‌టెక్ వంటి రంగాలతో పాటు ఇప్పుడు డీప్-టెక్, హార్డ్‌వేర్ ఆవిష్కరణల వైపు కూడా యువత అడుగులు వేస్తోందని ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు.

# స్వామికి అప్రతిష్ఠ తెచ్చే ఏ పనీ చేయను... ఎవరినీ చేయనివ్వను

- మొదటి పేజి తరువాయి

అర్చకులు-సిబ్బంది నివాస గృహాలు, రెస్ట్ హౌస్, పరిపాలన భవనం, ధ్యాన మందిరం, వాహనాల పార్కింగ్ సదుపాయాలను అభివృద్ధి చేస్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ, కలియుగ దైవం వేంకటేశ్వరుని ఆశీస్సులతోనే రాజధానికి అమరావతి అని పేరు పెట్టామని గుర్తు చేశారు."దేవతల రాజధాని అమరావతే మన రాజధానిగా ఉండాలని సంకల్పించాం. కృష్ణానది ఒడ్డున 25 ఎకరాల్లో 2019లోనే ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించాం. కానీ గత ప్రభుత్వం విధ్వంసం తప్ప ఒక్క మంచి పని కూడా చేయలేదు. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాల భూమిని త్యాగం చేస్తే, వారికి గత ఐదేళ్లు నరకం చూపించారు. ఆ వెంకన్ననే నమ్ముకున్న రైతులు 'న్యాయస్థానం టు దేవస్థానం' పేరుతో పాదయాత్ర చేశారు. వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని అన్నారు.తాను శ్రీవారికి పరమ భక్తుడినని, తమ ఇంటి దైవం ఆయనేనని చంద్రబాబు తెలిపారు. "మా ఇంటి నుంచి చూస్తే శేషాచల పర్వతం కనిపిస్తుంది. చిన్నప్పటి నుంచి స్వామిని చూస్తూ పెరిగాను. స్వామికి అప్రతిష్ఠ తెచ్చే ఏ పనీ చేయను, ఎవరినీ చేయనివ్వను. తప్పు చేస్తే ఆయనే ఈ జన్మలో శిక్షిస్తాడు. నాడు స్వామివారి సేవకు వెళ్తుంటే నక్సలైట్లు 23 క్లైమోర్ మైన్లు పేల్చినా, ఆ స్వామి దయ వల్లే ప్రాణాలతో బయటపడ్డాను" అని నాటి ఘటనను గుర్తుచేసుకున్నారు. తిరుమలలో ఎన్టీఆర్ అన్నదానానికి శ్రీకారం చుడితే, తాను స్విమ్స్‌లో ప్రాణదానం కార్యక్రమాన్ని ప్రారంభించానని చెప్పారు.రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణాన్ని చేపడతామని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో శ్రీవారి ఆలయాలను నిర్మించేందుకు ప్రణాళికలు ఉన్నాయని చంద్రబాబు వెల్లడించారు. ముంబైలో రేమాండ్స్ సంస్థ రూ.100 కోట్లతో స్వామి ఆలయాన్ని నిర్మిస్తోందని ఉదహరించారు. భక్తులు కూడా ఆలయ నిర్మాణాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా, ఆనందంగా, సంపదతో వర్ధిల్లాలని ఆ స్వామిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఎమ్మెల్యేలు, టీటీడీ బోర్డు సభ్యులు, రైతులు, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవకులుగా వైద్య నిపుణులు... టీటీడీపై సీఎం చంద్రబాబు సమీక్ష

ప్రపంచం నలుచెరగులా తిరుమల శ్రీవారి ఆధ్యాత్మిక వైభవాన్ని చాటేలా కార్యక్రమాలు చేపట్టాలని, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్యాత్మికత, అన్నదానం, విద్య, వైద్యానికి చిరునామాగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. గురువారం సచివాలయంలో దేవాదాయశాఖ, టీటీడీపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. తిరుమల ఆలయంలో పాటిస్తున్న అత్యుత్తమ విధానాలను రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాల్లోనూ అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రసాదాల తయారీ, క్యూలైన్ల నిర్వహణ వంటి అంశాల్లో తిరుమల ప్రమాణాలను అనుసరించాలని సూచించారు. ప్రసాదాల తయారీకి సేంద్రియ ఉత్పత్తులను మాత్రమే వినియోగించాలని, భక్తుల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను వాడుకోవాలని ఆదేశించారు. భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే ప్రధాన లక్ష్యం కావాలని, టీటీడీ భక్తుల పోర్టల్‌ను ఆర్టీజీఎస్‌తో అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు.

**టీటీడీ ఆసుపత్రులు ఆదర్శంగా నిలవాలి**

తిరుపతిలోని స్విమ్స్, రుయా, బర్డ్ ఆస్పత్రులను అనుసంధానం చేసి, వాటిని ఒక మోడల్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. పుట్టపర్తి శ్రీ సత్యసాయి ఆస్పత్రుల తరహాలో అత్యుత్తమ నిర్వహణ ప్రమాణాలతో వీటిని తీర్చిదిద్దాలని సూచించారు. దేశంలోని ప్రముఖ వైద్య నిపుణులను 'శ్రీవారి సేవకులు'గా ఆహ్వానించి, వారి సేవలను ఈ ఆసుపత్రుల ద్వారా భక్తులకు, ప్రజలకు అందించేలా అవకాశం కల్పించాలన్నారు.
మందులను నేరుగా తయారీదారుల నుంచే కొనుగోలు చేయాలని, అత్యవసర సమయాల్లో క్యూలైన్లలోని భక్తులను తక్షణమే ఆసుపత్రులకు తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తిరుమలలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. భక్తులకు సులభంగా సమాచారం అందించేందుకు అన్ని సేవలను వాట్సప్ గవర్నెన్స్ పరిధిలోకి తీసుకురావాలని ఆదేశించారు.

**వైకుంఠ ఏకాదశికి పటిష్ట ఏర్పాట్లు**

రాబోయే వైకుంఠ ఏకాదశికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని సీఎం టీటీడీ అధికారులను ఆదేశించారు. భక్తులు అన్ని భాషల్లోనూ దర్శనానికి రిజిస్ట్రేషన్ చేసుకునే సౌలభ్యం కల్పించాలని, వీలైనంత ఎక్కువ మంది సామాన్య భక్తులకు దర్శనం కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. టీటీడీ ఆధ్వర్యంలోని అన్ని దేవాలయాల్లో నిత్యాన్నదానం జరిగేలా చూడాలన్నారు. తిరుమల కొండలపై జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, దివ్య ఔషధవనం ఏర్పాటుతో పాటు వివిధ రకాల పుష్పజాతుల మొక్కలను నాటాలని పేర్కొన్నారు.

# ఆన్‌లైన్ కంటెంట్‌పై బాధ్యత ఉండాల్సిందే

సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేసే కంటెంట్‌కు ఎవరో ఒకరు తప్పనిసరిగా బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సొంతంగా ఛానల్ ప్రారంభించినంత మాత్రాన ఎవరికీ జవాబుదారీగా ఉండననుకోవడం సరికాదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియాకు సంబంధించిన ఓ వివాదంపై గురువారం విచారణ సందర్భంగా ఈ కీలక వ్యాఖ్యలు చేసింది.ఓ హాస్య కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తిని తల్లిదండ్రులు, శృంగారంపై అభ్యంతరకర ప్రశ్నలు అడిగిన ఘటనలో రణ్‌వీర్ వివాదాస్పదుడయ్యారు. ఈ కేసు విచారణకు రాగా, ధర్మాసనం పలు కీలక ప్రశ్నలు సంధించింది. "అసభ్యకరమైన కంటెంట్ అప్‌లోడ్ చేస్తే అది వైరల్ అవుతుంది, లక్షల మంది చూస్తారు. దీన్ని ఎలా నియంత్రిస్తారు? దేశ వ్యతిరేక కంటెంట్ పెట్టినప్పుడు దానికి సదరు క్రియేటర్ బాధ్యత వహిస్తారా?" అని కేంద్రాన్ని ప్రశ్నించింది.కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ, ఇది కేవలం అశ్లీలతకు సంబంధించిన అంశం కాదని, యూజర్లు సృష్టించే కంటెంట్‌లోని లోపాలను ఇది ఎత్తిచూపుతోందని అన్నారు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను వక్రీకరించకూడదని ఆయన పేర్కొన్నారు.వాదనలు విన్న ధర్మాసనం, ఆన్‌లైన్ కంటెంట్‌ను పర్యవేక్షించే వ్యవస్థ ఉన్నప్పటికీ ఇలాంటివి ఎందుకు జరుగుతున్నాయని కేంద్రాన్ని నిలదీసింది. సోషల్ మీడియాలో వినియోగదారులు సృష్టించే కంటెంట్‌ను నియంత్రించేందుకు సరైన నిబంధనలు రూపొందించాలని ఆదేశించింది. ఇందుకు కేంద్రానికి నాలుగు వారాల సమయం ఇచ్చింది.

# మతం ఏదైనా మానవత్వం మర్చిపోకూడదు

- మొదటి పేజి తరువాయి

పిలుపునిచ్చారు. గురువారం మంగళగిరిలోని ఆర్టీసీ డిపో సమీపంలో ఉన్న పావురాల కాలనీలో నూతనంగా నిర్మించిన 'నూర్ మసీద్' ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మస్జిద్‌ను ప్రారంభించి, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "మంగళగిరి ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం నాకు దక్కింది. నాకున్న శక్తి మేరకు సేవ చేస్తున్నాను. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి రాష్ట్ర ప్రజలకు సేవ చేసే అవకాశం లభించింది. మనతో ఉన్నవారిని పైకి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. సమాజంలో ఇంకా పేదరికం ఉంది, దానిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని అన్నారు.తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ, "2019లో దేవుడు నాకు ఒక కఠినమైన పరీక్ష పెట్టాడు. చాలామంది నన్ను ఎగతాళి చేశారు. కానీ, అదే దేవుడు నాకు శక్తిని, పట్టుదలని ఇచ్చాడు. క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేస్తే విజయం తప్పక వరిస్తుంది. కష్టాలు అందరికీ వస్తాయి, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలి" అని యువతకు స్ఫూర్తినిచ్చారు. కాలం మారిందని, యువత చదువుపై దృష్టి సారించి భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.2047 నాటికి దేశాన్ని అగ్రస్థానంలో నిలపాలన్న ప్రధాని నరేంద్ర మోదీ ఆశయానికి అనుగుణంగా

అందరూ పనిచేయాలని లోకేశ్ కోరారు. "మెరుగైన సమాజ నిర్మాణం కోసం నైతిక విలువలు చాలా అవసరం. ముఖ్యంగా మహిళలను గౌరవించాలి. మన మధ్య విభేదాలు సృష్టించడానికి కొందరు ప్రయత్నిస్తుంటారు, అలాంటి వాటికి తావివ్వకుండా ప్రశాంతంగా ఉండాలి. ప్రజలు నా పనిని గుర్తించినప్పుడే నాకు కొండంత బలం. అందరికీ అండగా ఉంటూ, కలిసికట్టుగా రాష్ట్రాభివృద్ధికి కృషి చేద్దాం" అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ నేత పోతినేని శ్రీనివాసరావు, మసీదు వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ మహమ్మద్ అలీ, కమిటీ సభ్యులు, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేశాం...

- మొదటి పేజి తరువాయి

టన్నుల ధాన్యం సేకరించి, రైతుల ఖాతాల్లో రూ. 1,713 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు చేసిన 4 నుంచి 6 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని, రైతులు రూపాయి కూడా నష్టపోకుండా కల్లాల వద్దే ధాన్యం కొంటున్నామని స్పష్టం చేశారు.కొంతమంది నేతలు ధాన్యం కొనుగోళ్లపై అనవసరంగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, రైతులు అలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. గత ప్రభుత్వం రైతులకు రూ. 1,674 కోట్ల బకాయిలు పెడితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ బకాయిలన్నింటినీ చెల్లించిందని గుర్తుచేశారు. ఈ సీజన్‌లో ఒక్క కృష్ణా జిల్లాలోనే లక్షా 7 వేల టన్నుల ధాన్యం సేకరించడం ఒక రికార్డు అని అన్నారు. గోదావరి జిల్లాల్లోనూ లక్ష టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేశామన్నారు.
క్షేత్రస్థాయిలో అధికారులు రేయింబవళ్లు కష్టపడుతుంటే, వారి మనోధైర్యం దెబ్బతినేలా కొందరు విమర్శలు చేయడం తగదన్నారు. గత ప్రభుత్వం 2022-23లో 3,33,155 మెట్రిక్ టన్నుల ధాన్యం కొని రూ. 679.79 కోట్లు చెల్లిస్తే, తమ ప్రభుత్వం ఇప్పటికే అంతకు రెట్టింపు స్థాయిలో కొనుగోళ్లు జరిపిందని పోల్చి చెప్పారు.రవాణా వ్యవస్థను కూడా పటిష్టం చేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో 2023-24లో కేవలం 455 లారీలు నమోదు కాగా, తమ ప్రభుత్వంలో ఇప్పుడు 2,715 లారీలు నమోదు చేసుకున్నాయని వివరించారు. కృష్ణా, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో రవాణా వాహనాల బకాయిలు రూ. 9 కోట్లు చెల్లించామని తెలిపారు. రైతు సేవా కేంద్రాల్లో 7.53 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచామని, ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలతో అదనంగా మరో లక్ష సంచులను సిద్ధం చేశామని చెప్పారు. వాతావరణ మార్పుల దృష్ట్యా రైతుల ఆందోళనను గమనించి మూడు నెలల్లో జరగాల్సిన ప్రక్రియను ముందే ప్రారంభించామన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం 30వ తేదీ తర్వాత కృష్ణా, పశ్చిమ గోదావరి, ఏలూరు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో వర్ష సూచన ఉన్నందున, ఆయా ప్రాంతాల్లో ఒకటో తేదీ నుంచి ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వర్షాల నుంచి పంటను కాపాడేందుకు కౌలు రైతులకు టార్పాలిన్ పట్టాలు సిద్ధంగా ఉంచామన్నారు. దళారులు మాయమాటలు చెప్పి తక్కువ ధరకు ధాన్యం కొనే ప్రయత్నం చేస్తారని, ప్రభుత్వం 75 కిలోల బస్తాకు రూ. 1792 మద్దతు ధర చెల్లిస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ-క్రాప్‌లో నమోదైన ప్రతి గింజనూ కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు.

# పవన్ కల్యాణ్‌వి తెలివితక్కువ మాటలు

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన 'దిష్టి' వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల మధ్య రాజకీయ దుమారం రేపుతున్నాయి. కోనసీమ పచ్చదనానికి తెలంగాణ నేతల దిష్టి తగిలిందన్న పవన్ వ్యాఖ్యలపై తెలంగాణ మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్‌వి తెలివితక్కువ మాటలని, మెదడుకు పనిచెప్పకుండా మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు."మా దిష్టి వాళ్లకు తగలడం కాదు, ఇన్నేళ్లుగా వాళ్ల దిష్టే మా తెలంగాణకు, హైదరాబాద్‌కు తగిలింది" అని జగదీశ్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ప్రతిరోజూ వందలాది మంది ఏపీ నుంచే హైదరాబాద్‌కు వస్తున్నారని, అలాంటప్పుడు తమ దిష్టి ఎలా తగులుతుందని ఆయన ప్రశ్నించారు. ఒకవేళ దిష్టి తగులుతుందని అంత భయంగా ఉంటే, ఓ దిష్టిబొమ్మ పెట్టుకోవాలని, దాన్ని తామేమీ ఆపలేదని వ్యంగ్యంగా అన్నారు. "ఇంత తెలివిలేని వాళ్లు కూడా ఉప ముఖ్యమంత్రులు అవుతున్నారంటే ఆశ్చర్యంగా ఉంది" అంటూ జగదీశ్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు.బుధవారం కోనసీమ జిల్లా రాజోలులో 'పల్లె పండుగ 2.0' కార్యక్రమంలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పచ్చని కోనసీమకు తెలంగాణ నాయకుల దిష్టి తగిలింది. ఇక్కడి కొబ్బరి చెట్ల పచ్చదనాన్ని చూసే బహుశా వారికి ప్రత్యేక
రాష్ట్రం ఆలోచన వచ్చిందేమో" అని వ్యాఖ్యానించారు. నరుడి దిష్టికి రాయి కూడా పగిలిపోతుందని ఆయన పేర్కొన్నారు.పవన్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశం కాగా, జగదీశ్ రెడ్డి తాజా ప్రతిస్పందనతో రాజకీయ వేడి మరింత పెరిగింది. ఈ మాటల యుద్ధం రెండు రాష్ట్రాల మధ్య ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందోనని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# బంగాళాఖాతంలో 'దిట్వా' తుపాను...

- మొదటి పేజి తరువాయి

ఈ తుపానుకు 'దిట్వా' అని నామకరణం చేశారు. ప్రపంచ వాతావరణ సంస్థ (%ఔమీా%) సభ్య దేశాల జాబితా ప్రకారం యెమెన్ దేశం ఈ పేరును సూచించింది. యెమెన్‌కు చెందిన సోకోత్రా ద్వీపంలో 'దిట్వా లగూన్' అనే పేరుతో ఒక చాలా ప్రసిద్ధమైన, అందమైన ఉప్పునీటి సరస్సు ఉంది. ఇప్పుడు ఆ ప్రదేశం పేరునే, బంగాళాఖాతంలో ఏర్పడే తుపానుకు పెట్టారు. ప్రస్తుతం సముద్రంలో కేంద్రీకృతమై ఉన్న ఈ వ్యవస్థ మరింత బలపడి తీరం వైపు కదులుతుండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.ఈ తుపాను వాయవ్య దిశగా కదులుతూ శ్రీలంక తీరప్రాంతాన్ని దాటి, శనివారం నాటికి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరితో పాటు దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం వైపునకు చేరుకుంటుందని భారత వాతావరణ విభాగం (%×వీణ%) అంచనా వేస్తోంది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, తీరప్రాంత ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుపాను కదలికలను నిరంతరం గమనిస్తూ, ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేసేందుకు ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ సన్నద్ధమైంది.చెన్నైలోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం (%=వీజ%) అంచనాల ప్రకారం, గురువారం దక్షిణ తమిళనాడు, డెల్టా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయి. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం తీవ్రత మరింత పెరగనుంది. ముఖ్యంగా డెల్టా, దాని పరిసర జిల్లాల్లో శుక్రవారం నాడు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. శనివారం నాటికి ఈ వాతావరణ వ్యవస్థ తీరం వెంబడి ఉత్తరం వైపు కదులుతున్న కొద్దీ, ఉత్తర తమిళనాడు జిల్లాల్లోనూ భారీ వర్షాలు నమోదవుతాయని అధికారులు వివరించారు.ఇదిలా ఉండగా, ఈశాన్య ఇండోనేషియా, మలక్కా జలసంధిపై కేంద్రీకృతమైన 'సెన్యార్' అనే మరో తుపాను తూర్పు వైపుగా కదులుతోంది. అయితే ఈ తుపాను వల్ల తమిళనాడుకు గానీ, భారత తీరానికి గానీ ఎలాంటి ముప్పు లేదని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

# స్వామివారి విషయంలో ఏ తప్పు చేయలేదు.. పాలీగ్రాఫ్ టెస్టుకు నేను సిద్ధం

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం నెయ్యి కొనుగోలు వ్యవహారంపై జరుగుతున్న వివాదంపై టీటీడీ మాజీ ఛైర్మన్, వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి స్పందించారు. ఈ విషయంలో తనపై వస్తున్న ఆరోపణలపై ఎలాంటి విచారణకైనా సిద్ధమని, అవసరమైతే పాలీగ్రాఫ్ పరీక్షకు కూడా సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, సిట్ దర్యాప్తును కేవలం 2019-24 మధ్య కాలానికే ఎందుకు పరిమితం చేస్తున్నారని ప్రశ్నించారు. అంతకుముందు జరిగిన కొనుగోళ్లపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేశారు.
తాను టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ఆలయ ప్రతిష్ఠను పెంచేందుకే పనిచేశానని, దేవుడి విషయంలో ఎలాంటి తప్పు చేయలేదని సుబ్బారెడ్డి అన్నారు. తనపై విషప్రచారం చేస్తున్నారని, ఈ వివాదాన్ని పూర్తిగా రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో సీఎం చంద్రబాబు లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని ఆరోపణలు చేసినప్పుడు తాను సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయాన్ని గుర్తుచేశారు. తాను తప్పు చేసి ఉంటే న్యాయస్థానానికి ఎందుకు వెళ్తానని ప్రశ్నించారు.
సిట్ దర్యాప్తు జరుగుతున్న సమయంలోనే కల్తీ నెయ్యితో లడ్డూలు తయారుచేశారని మీడియాలో కథనాలు రావడం దురదృష్టకరమని వైవీ సుబ్బారెడ్డి అన్నారు. నెయ్యి ట్యాంకర్లను క్షుణ్ణంగా
పరిశీలించి, ల్యాబ్ టెస్టుల తర్వాతే వినియోగించామని వివరించారు. ఈ విషయంలో మీడియా సంయమనం పాటించాలని సూచించారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన నెయ్యి కొనుగోళ్లపై కూడా సమగ్రంగా దర్యాప్తు జరగాలని ఆయన డిమాండ్ చేశారు. శ్రీవాణి దర్శనం ద్వారా పారదర్శకత తీసుకువచ్చామని, శ్రీనివాస సేతు నిర్మాణంలో ప్రజాధనాన్ని ఆదా చేశామని, తిరుమలలో ప్లాస్టిక్‌ను నిషేధించామని తన హయాంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన గుర్తుచేశారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలతో కలిసి పనిచేయాలి


* కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ నవంబర్ 27:**సంస్థాగతం విధనంలో భాగంగా ఆరు జిల్లాల మండల బిజెపి అధ్యక్షులకు జిల్లా ప్రధాన కార్యదర్శులుకు ప్రశిక్షణ తరగతులు నిర్వహించామని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ తెలిపారు. స్థానిక రివర్ బేలో గురువారం జిల్లా బిజెపి నాయకులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. బిజెపి బీజేపీ కార్యకలా పాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే విధంగా మార్గదర్శకం చేశామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలతో కలిసి పనిచేసే అంశాలపై చర్చించామన్నారు. బూత్ ఆధారంగా రాష్ట్రంలో పార్టీ నీ పటిష్టం చేసి, ఏ విధంగా ప్రజల్లోకి చొచ్చుకు వెళ్ళిలో, స్థానిక అంశాల పై ఉద్యమాలపై శిక్షణ ఇవ్వడం జరిగిం దన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం పై కేంద్ర ప్రభుతం చిత్తశుద్ధితో ఉందని 11,500 కోట్ల రూపాయల ప్యాకేజీ మంజూరు చెయ్యడమే నిదర్శనమన్నారు. విశాఖ ఉక్కు సెంటిమెంట్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి అమిత్ షా , ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ , కి నవ్వ చెప్పడం ప్యాకేజీ సాధించామన్నారు. తమ చిత్తశుద్ధి పై ప్రశ్నించే వారి చిత్తశుద్ధిని అనుమానించాల్సి ఉంటుందన్నారు.

# పెన్ పవర్
## ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

## గొల్లపాలెం ప్రభుత్వ భూమిపై పాకల నిర్మాణం..

* ఉద్రిక్తతల నడుమ తహశీల్దార్ జోక్యం
* వివాదానికి ముగింపు





**కాజులూరు, పెన్ పవర్ నవంబర్ 27:** కాజులూరు మండలంలోని గొల్లపాలెం గ్రామ శివాలయం సమీపంలోని ప్రభుత్వ భూమిలో గురువారం ఉదయం పాకలు వేసేందుకు ప్రయత్నించిన లబ్ధిదారులు%-%అందరూ బీసీ, ఎస్సీ వర్గాలకు చెందిన 9 మంది పట్టాదారులు%-%తమకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన పట్టాల ఆధారంగా గుడారాల నిర్మాణ పనులు ప్రారంభించడంతో ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది.ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు వెంటనే అక్కడికి చేరుకుని భూమిపై ఎటువంటి పాకలు/గుడారాలు వేయరాదని, పనులను తక్షణం నిలిపివేయాలని కోరారు. అయితే "మాకు పట్టాలు ఉన్నాయ్%ౌ% మీకు ఎటువంటి సంబంధం లేదు, మా సంఘ నాయకులతో మాట్లాడండి" అంటూ పట్టాదారులు తమ పనులు కొనసాగించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో రెవెన్యూ అధికారులు ఎంతో సహనంగా బాధితులతో చర్చలకు దిగారు.స్థానిక ఆర్ఐ వేగేశ్వరరావు, వీఆర్వో శ్రావణి బాధితులతో మాట్లాడి, తహశీల్దార్ సమాధానం వచ్చే వరకు ఎటువంటి పనులు చేయవద్దని కోరారు. ఇదిలా ఉండగా ప్రజాసంఘాల నాయకులు బాధితుల తరపున మండల కార్యాలయానికి వెళ్లి తహశీల్దార్‌తో చర్చించారు.అయినప్పటికీ లబ్ధిదారులు తాత్కాలిక గుడారాలపై బరకాలు కప్పడంతో పరిస్థితి నియంత్రణలో లేకపోవడంతో గొల్లపాలెం ఎస్ఐ ఎం.మోహన్ కుమార్ సిబ్బందితో కలిసి రంగప్రవేశం చేశారు. పోలీసుల సూచనలు కూడా ప్రయోజనం లేకపోవడంతో పరిస్థితి ఒకానొక దశలో ఉద్రిక్తంగా మారింది.ఇలాంటి సందర్భంలో తహశీల్దార్ జి.రవీంద్రనాథ్ ఠాగూర్ అక్కడికి చేరుకుని రెండు వర్గాల మాట విని కేవలం కొన్ని నిమిషాల్లో వివాదాన్ని చల్లార్చారు. బాధితులందరూ తమ పట్టాలు తీసుకుని, సంబంధిత ఆధారాలతో సోమవారం మండల కార్యాలయానికి రావాలని సూచించారు. "అర్హులకు ప్రభుత్వం తప్పక సహాయం చేస్తుంది. అర్హులు కానివారిని తొలగిస్తుంది. ప్రభుత్వ భూమిని కాపాడడం ప్రభుత్వ అధికారుల బాధ్యత" అని తహశీల్దార్ స్పష్టం చేశారు.తక్షణమే స్థానిక వీఆర్వో శ్రావణికి సంబంధిత పట్టాదారులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. నోటీసులు అందజేయడంపై బాధితులు కొంత అసంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ, అధికారులు వివరాలు చెప్పడంతో చివరకు రెండు వర్గాలూ స్థలం ఖాళీ చేసి ప్రాంతం ప్రశాంతమైంది.ఈ ఘటనలో పీవీ రావు మాలమహానాడు నాయకులు పండు అశోక్, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు మాత సుబ్బు బాయ్, లోవరాజు, రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు. బాధితులు గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో 2020%-%21లో తమకు పట్టాలు ఇచ్చినప్పటి నుంచి రేప్, మాప్, సైట్లు గుర్తించడంలో ఆలస్యం అవుతుండడంతో నిరాశ చెందుతున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు కొంతమంది గ్రామస్తులు "ఇది ప్రభుత్వ భవనాల నిర్మాణ స్థలం%ౌ%




పంచాయతీ తీర్మానం లేకుండా పట్టాలు ఎలా ఇచ్చారు?" అని అభ్యంతరం వ్యక్తం చేయడంతో సమస్య మరింత క్లిష్టమైందని రెవెన్యూ అధికారులు తెలిపారు.ప్రస్తుతం జగనన్న లేఅవుట్ ప్రాంతంలో రెవెన్యూ అధికారులు-బాధితులు మధ్య ఉదయం నుంచి జరిగిన చర్చలు ఫలించలేదు. తాసిల్దార్ జి ఆర్ ఠాగూర్ ఎంట్రీతో ఒక్కసారిగా సమస్యకు క్షణాల్లో ఫుల్ స్టాప్ పడింది. రెవెన్యూ అధికారులు చెప్పేవరకు ఏ ఒక్కరూ ఈ స్థలంలో ఎటువంటి కట్టడాలు జరగడానికి వీలులేదని బాధితులను తహసిల్దార్ హెచ్చరించారు. అలాగే ఆయన మీడియాతో మాట్లాడుతూ స్థానికంగా ఈ స్థల వివాదంపై కొంతమంది స్థానికుల అభ్యంతరాల మేరకు ఇక్కడ సమస్య జటిలమైందని వివరించారు. బాధితులు నిజంగా అర్హత ఉన్నవారైతే అటువంటి వారికి కచ్చితంగా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు పూర్తిగా న్యాయం చేయడం జరుగుతుందని ఆయన సూచించారు.

## తిలదానం వేలంపాటలో భారీ పోటీ -6.51 లక్షలకు నాగాభట్ల శర్మకు హక్కులు



**కొత్తపేట,పెన్ పవర్, నవంబర్ 27:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలోని శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి వారి దేవస్థానంలో తిలదానం లైసెన్స్ హక్కుల టెండర్లు కం బహిరంగ వేలం గురువారం ఉదయం ఉత్కంఠభరితంగా జరిగాయి. 2026 జనవరి 1 నుండి 2027 డిసెంబర్ 30 వరకు రెండు సంవత్సరాల కాలానికి గాను జరిగిన ఈ వేలంలో ఏనుగుల మహల్‌కు చెందిన నాగాభట్ల కామేశ్వర శర్మ రూ.6,51,500కు హక్కులను స్వాధీనం చేసుకున్నారు. గత ఏడాది రూ.5,51,000 ఉండగా, ఈసారి అదనంగా రూ.1,00,500 ఆదాయం లభించడం దేవస్థానం అధికారులను సంతృప్తిపరిచిందని సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి దారపురెడ్డి సురేష్ బాబు తెలిపారు.అదేవిధంగా, దేవస్థానానికి 1 డిసెంబర్2025 నుండి 15జూలై2026 వరకు అవసరమైన ప్రింటింగ్ సామాగ్రి సరఫరా టెండర్లను పరిశీలించగా, తక్కువ టెండర్ దారుడిగా కొత్తపేటకు చెందిన దుర్గా పవర్ ప్రెస్ ఎంపికైంది.ఈ టెండర్ కం వేలంపాట కార్యక్రమానికి పర్యవేక్షణ అధికారిగా గోపాలపురం గ్రూప్ దేవాలయాల ఈఓ బి.కిరణ్ హాజరయ్యారు. ధర్మకర్తల మండలి సభ్యులు గంధం సత్య వెంకట నాగాజీ, దంగేటి సాయి నాగ భూషణం, నేరేడుమిల్లి మహాలక్ష్మి, గవర వీర వెంకట సత్యనారాయణ, చిలకమర్తి అనంత లక్ష్మి సావిత్రి సుబ్రహ్మణ్య శ్రీనివాస్, ఎంపీటీసీ సిద్ధంశెట్టి వీర వెంకట సత్యనారాయణ, మాజీ సర్పంచ్%-%మాజీ దేవస్థానం చైర్మన్ చింతం విజయ కృష్ణమోహన్ రావు, సాదు చెంచయ్య తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పెద్దేరులో ఇసుక కోసం వెళ్లే రహదారిని మోయించి వేసిన అధికారులు



పెన్ పవర్ ఎక్స్‌క్లూసివ్ ఎఫెక్ట్

**వై రామవరం,పెన్ పవర్, నవంబర్ 27:** అడ్డతీగల వై రామవరం రెండు మండలాల సరిహద్దులో ఉన్న పెద్దేరు లో ఇసుకను తరలించేందుకు ఉన్న రహదారిని అధికారులు మూయించి వేశారు.

ఈనెల 22వ తేదీన అధికారుల ఆదేశాలు భేఖాతర్, పెద్దేరులో యదేచ్ఛగా ఇసుక తవ్వకాలు, బ్రిడ్జికి పొంచి ఉన్న ప్రమాదం అనే శీర్షిక న పెన్ పవర్ దినపత్రికలో వెలువడిన కథనంపై అధికారులు స్పందించి రహదారిని మూయించి వేశారని గ్రామస్తులు తెలిపారు. రహదారికి అడ్డంగా వేయించిన ఇసుకను తరలించే పరిస్థితులు ఉన్నాయని గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో అడ్డతీగల రెవెన్యూ సిబ్బంది రహదారి కి అడ్డంగా సిమెంట్ స్తంభాలు వేసిన వాటిని తొలగించి తరలించుకు పోయారని అన్నారు. ఇకనైనా అధికారులు రాయపల్లి, దేవరమడుగుల సచివాలయం సిబ్బందిని పర్యవేక్షణకు నియమిస్తే బ్రిడ్జి సమీపంలో ఇసుకను తీయకుండా అడ్డుకోవచ్చని, బ్రిడ్జికే ప్రమాద సంభవించే పరిస్థితులు ఉండవని పలువురు అంటున్నారు.

## రైతన్న మీ కోసం లో రైతులతో కలెక్టర్ కీర్తి చేకూరి ముఖాముఖి




**రాజమహేంద్రవరం పెన్ పవర్, నవంబర్ 27:**

తొర్రేడు గ్రామంలో గురువారం నిర్వహించిన 'రైతన్న మీ కోసం' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి కరపత్రాలను పంపిణీ చేసి, రైతులతో నేరుగా మాట్లాడారు. వరి సాగు వల్ల కలిగే లాభాలు, ఖర్చు- లాభాల నిష్పత్తి విషయాలను సమీక్షించారు. రబీ సీజన్‌లో ఎకరాకు సుమారు 20 వేల రూపాయల వరకు లాభం వస్తుందని, ఖరీఫ్‌లో పెట్టుబడి తిరిగి వస్తోందని రైతులు వివరించారు. ప్రస్తుతం ఎకరాకు 3-6 బస్తాల యూరియా వినియోగం ఉందని రైతులు చెప్పగా, యూరియాతో పాటు కాంప్లెక్స్ ఎరువుల సక్రమ వినియోగం అవసరమని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. సేంద్రియ వ్యవసాయం వైపు మారడం ద్వారా భూసారాన్ని పెంపొందించు కోవచ్చునని కలెక్టర్ అన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో కొత్త ఆవిష్కరణ లతో సాగు చేసి మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. పంట మార్పిడి విధానంలో హార్టికల్చర్ పంటల సాగును పరిశీలించాలన్నారు. మెరక భూములు ఉన్న ప్రాంతాల్లో ఆదాయం వచ్చే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేందుకు ముందూకు రావాలని రైతులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి రైతులతో సమావేశంలో, వరి పంటతో పాటు ఉద్యాన, ఆరుతడి పంటలు పండించే విధానాలపై అవగాహన కల్పించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల వరి పంటకు వచ్చే ఆదాయం తగ్గవచ్చని తెలిపారు, రైతులు ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని సూచించారు. , రైతులు తమ ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా మాత్రమే విక్రయించాల్సిందని ఆమె కోరారు.

తదనంతరం కలెక్టర్ కీర్తి చేకూరి మిర్తిపాడు గ్రామంలో కళ్లల్లో నిల్వ సమస్యలు, పంట ఎదుగుదల వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అన్నదాత సుఖీ భవ - పీఎం కిసాన్ కింద అందుతున్న రూ.7 వేలు ఆర్థిక సాయంతో పంట పెట్టుబడికి తోడ్పడిందని రైతులు తెలిపారు. ఇటీవల మొంథా తుఫాన్ ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో జరిగిన నష్టాలపై అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని రైతులు వివరించారు. కలెక్టర్‌తో పాటు జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవ రావు, జిల్లా సహకార అధికారి ఎమ్. వెంకట రమణ, సహాయ సంచాలకులు రమేష్, రైతులు, స్థానిక అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చీఫ్ ఎలెక్టోరల్ అధికారి సమీక్ష

### కాకినాడ జిల్లాలో సజావుగా సాగుతున్న ఎస్ఐఆర్ కార్యకలాపాలు






**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 27:**ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్%-%సర్) మరియు ఇతర ఎన్నికల సంబంధిత అంశాలపై గురువారం ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలెక్టోరల్ అధికారి వివేక్ యాదవ్ వెలగపూడి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జిల్లా అధికారులతో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు.సమావేశంలో ఎస్ఐఆర్‌కు సంబంధించిన ఏఈఆర్ఓ, బూత్ లెవెల్ అధికారుల శిక్షణా కార్యక్రమాలు, సర్ జాబితా మ్యాపింగ్, బీఎల్వోలకు ఐడీ కార్డుల పంపిణీ, ఫారం పెండెన్సీ పరిష్కారం, ఎపిక్ కార్డుల పంపిణీ, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ తదితర అంశాలపై చీఫ్ ఎలెక్టోరల్ అధికారి జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ, కాకినాడ జిల్లాలో ఎస్ఐఆర్ కార్యకలా పాలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈఆర్ఓ, బీఎల్వోలకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాలను ఈ నెల 25 నాటికి పూర్తి చేసినట్లు చెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా బీఎల్వోలకు 2002, 2025 ఓటర్ల జాబితాల మ్యాపింగ్ ప్రక్రియ 37.53 శాతం పూర్తయిందన్నారు.జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పనిచేస్తున్న 1640 బూత్ లెవెల్ అధికారుల్లో 1624 మందికి బీఎల్వో ఐడీ కార్డులు పంపిణీ చేసినట్లు వివరించారు. ఫారం పెండెన్సీకి సంబంధించిన 147 క్లెయిమ్‌లను సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.జిల్లాలో ప్రస్తుతం 1640 పోలింగ్ కేంద్రాలు ఉండగా, రేషనలైజేషన్ లో భాగంగా 185 కొత్త పోలింగ్ కేంద్రాలు ప్రతిపాదించినట్లు కలెక్టర్ చీఫ్ ఎలెక్టోరల్ అధికారికి వివరించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో వెంకటరావు, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ. శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఎన్నికల సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అపరిష్కృతంగా ఉన్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



★ లేదంటే ఈఎస్ఐ కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన దీక్ష

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 27:**రాష్ట్రంలో అపరిష్కృతంగా ఉన్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలనీ , లేని పక్షంలో పది రోజుల్లో ఈఎస్ఐ కార్యాలయం ముందు కార్మికులతో ధర్నా చేస్తామని గోదావరి భవన నిర్మాణ కార్మికుల సమైక్య అధ్యక్షుడు బొజ్జ రామకృష్ణ హెచ్చరించారు. భవన నిర్మాణ కార్మిక సంఘాల సమైక్య ఆధ్వర్యంలో గురువారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు బొజ్జ రామకృష్ణ మాట్లాడుతూ, గత మూడు నెలల నుండి ఈఎస్ఐ హాస్పిటల్ లో మందుల కొరత విపరీతంగా ఉందని అవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ కార్మికుల పట్ల శ్రద్ధ చూపించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, సంక్షేమ బోర్డు బిల్డింగుల సెస్ కోట్లాది రూపాయలు వసూలు చేస్తుందని అన్నారు. ఈఎస్ఐ కార్మికులకు మందులు తక్షణం అందజేయాలని, సంక్షేమ బోర్డు నిధులను వెంటనే విడుదల చేయాలని, సంక్షేమ బోర్డులో కార్మికులకు 46వేల పెండింగ్ క్లెయిమ్స్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సంక్షేమ బోర్డులో మ్యారేజి , డెలివరీ, సహజ మరణం పరిహారం ప్రమాద బీమా సదు పాయాలు వంటి సంక్షేమ పథకాలు, కార్మికులందరికీ టూల్ కిట్స్ విధానం నేషనల్ అకాడమీ లో ట్రైనింగ్ , కార్మికులకు ఉపకార వేతనాలు సంక్షేమ బోర్డు నుండి విడుదల చేయాలని ఆయన డిమాండ్ శ్రామిక భవనం పనులు వెంటనే ప్రారంభించాలని, కార్మికులకు మెప్మా లోన్లు కల్పించి కార్మికులకీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.కార్పొరేషన్ కమిషనర్ చొరవ తీసుకుని మెప్మా రుణాలు అందజేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్మికుల పై శ్రద్ధ తీసుకొని సంక్షేమ బోర్డులో ఉన్న పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రావలసిన 46వేల క్లెయిమ్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. విశ్వకర్మ, వడ్రంగి పని వాళ్ళ సంఘం దేవగుప్త శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రామిక భవనం సుమారుగా 6 నెలల నుండి నిలిచిపోయిందని తక్షణం కమిషనర్ చొరవ తీసుకొని పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. రాజరాజ నరేంద్ర పెయింటర్స్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ కూరపాటి రాజన్న మాట్లాడుతూ, ఇతర రాష్ట్రాల్లో ఉన్న కార్మికులకు ఎన్నో సదుపాయాలు కల్పిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ బోర్డు సొమ్ము కార్మికులకు విడుదల చేయకపోవడం దారుణమని ఖండించారు. ఈ సమావేశంలో భాగంగా ఆసపు శ్రీనివాస్, బుజ్జి , పిల్లి యానం వీరబాబు, కూరపాటి రాజన్న , రెడ్డి అప్పలనాయుడు, రాంబాబు, రమేష్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విధుల్లో అందరి మన్ననలు పొందిన పి.వి. కొండయ్యకు ఘన అభినందన



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 27.**ఉద్యోగ విధుల్లో నిబద్ధతతో పనిచేసి అందరి మన్ననలు పొందిన అసిస్టెంట్ ఆపరేషన్ మేనేజర్ (విజయవాడ) పి.వి. కొండయ్యకు తోటి సిబ్బంది ఘనంగా అభినందనలు తెలిపారు. తన సేవా కాలాన్ని విజయవంతంగా ముగించుకుని ఈ నెల 30న ఉద్యోగ విరమణ చేయనున్న సందర్భంగా గురువారం తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్లో అభినందన సభ ఏర్పాటుచేశారు.

ఈ కార్యక్రమాన్ని తాడేపల్లిగూడెంలో స్టేషన్ మేనేజర్గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన ఉప్పలపాటి వీరవెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. సౌత్ సెంట్రల్ రైల్వేలో పనిచేస్తున్న మరియు ఉద్యోగ విరమణ చేసిన అధికారులు, ఉద్యోగులు పాల్గొని పి.వి. కొండయ్యను సత్కరించి అభినందన జ్ఞాపికలను అందజేశారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొండయ్య ఎల్లప్పుడూ క్రమశిక్షణ, అంకితభావంతో పని చేసి అందరి అభిమానాన్ని చూరగొన్నారని, ఆయన సేవలు అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ముందస్తుగానే అందరూ మిత్రులుగా, సహ ఉద్యోగులుగా ఈ కార్యక్రమం నిర్వహించి అభినందనలు తెలపడం ప్రత్యేకతగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం స్టేషన్ మేనేజర్ ఎస్. వెంకట్రావు, రిటైర్డ్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీమన్నారాయణ, రిటైర్డ్ స్టేషన్ మేనేజర్ (ఏలూరు) ఏ.వి. సత్యనారాయణరావు, పెన్షనర్స్ అసోసియేషన్ సెక్రటరీ భాస్కరరావు, అసోసియేషన్ అధ్యక్షుడు భూషణం, రిటైర్డ్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఐ.వి. కామేశ్వరరావు, స్టేషన్ సూపరింటెండెంట్ వట్లూరు జోసెఫ్ రాజు, స్టేషన్ సూపరింటెండెంట్ (ఏలూరు) మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు జోరుగా

## గొల్లగూడెంలో సభా వేదిక ఖరారు చేసిన అధికారులు



**పెన్ పవర్ ఉంగుటూరు నవంబర్ 27**డిసెంబర్ 1న ముఖ్యమంత్రి ఉంగుటూరు పర్యటన నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లను వేగవంతం చేస్తున్నారు. ఈ సందర్భంగా గొల్లగూడెంలో పబ్లిక్ మీటింగ్, టీడీపీ ముఖ్యకార్యకర్తల సమావేశం, హెలిప్యాడ్ తదితర ఏర్పాట్లను సమన్వయపరిచేందుకు ముఖ్యమంత్రి కార్యాలయం సమన్వయ అధికారి రఘు, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఏలూరు ఆర్డీఓ డాక్టర్ అచ్యుత అంబరీష్, డి.ఎస్.పి శ్రావణ్ కుమార్ లు గురువారం పర్యటించారు.

గొల్లగూడెం-నల్లమాడు రోడ్డులో లే అవుట్లో ఖాళీ మైదానంలో కార్యకర్తల మీటింగ్, పక్కనే హెలిప్యాడ్, అలాగే గొల్లగూడెం-రామచంద్రాపురం మార్గంలోని పొలాల్లో బహిరంగ సభా ప్రాంగణం ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను అధికారులు పరిశీలించి ఖరారు చేశారు.



హెలిపాడ్ నిర్మాణ పనులను ఆర్ %డ% బి శాఖ అధికారులు ప్రారంభించారు.

చేబ్రోలు-గొల్లగూడెం తారురోడ్డులో పలు చోట్ల గోతులు పడడంతో వాటికి యుద్ధ ప్రాధిపదికన మరమ్మతులు చేపట్టారు. ఈ నెల 29 నుండి తుపాను ప్రభావం ఉండే అవకాశం నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పక్కా ప్రణాళికతో నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వేములపల్లి సుధీర్, ముఖ్యనాయకులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ రజతోత్సవాలకు పురస్కరంగా 500 గజాల స్థలం విరాళం





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 27.**వాసవి క్లబ్ రజతోత్సవాలను పురస్కరించుకొని తాడేపల్లిగూడెం హైవే వద్ద 500 గజాల స్థలాన్ని వాసవి క్లబ్ కార్యాలయం మరియు సేవా కార్యక్రమాల కోసం విరాళంగా అందించారు. ఈ స్థలాన్ని తాడేపల్లిగూడెం వాసవి క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ చలంచర్ల హరిప్రసాద్, మురళి సోదరులు విరాళంగా ప్రకటించారు.

గురువారం ఉదయం తాడేపల్లిగూడెంలో పర్యటించిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు పాల్గొన్న కార్యక్రమంలో, చలంచర్ల మురళి నివాసంలో ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా చలంచర్ల మురళి-జ్యోతి దంపతులు, చలంచర్ల హరిప్రసాద్-సౌమ్య దంపతులను పలువురు ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాసవి ఇంటర్నేషనల్ చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ సేవా లక్ష్యాలు, రెవెన్యూ వృద్ధి రెండూ కలిసే విధంగా ఈ 500 గజాల స్థలంలో అవసరమైన నిర్మాణాలు చేపట్టి వాసవి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం వాసవి క్లబ్ అధ్యక్షుడు చీమకుర్తి, ఆర్యవైశ్య సంఘం నాయకులు మండ బ్రహ్మాజీ, నున్న సుందరం, ఆలపాటి చిన్నా, సన్నిధి సూర్యనారాయణమూర్తి, పలివెల ఏకాంబరేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీల నిర్వహణ మెరుగుపరుస్తాం: ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 27.**పట్టణంలో మురుగునీటి పారుదల సమస్యలను తీర్చేందుకు డ్రైనేజీ వ్యవస్థను ఆధునికీకరించి మెరుగుపరుస్తామని స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. గురువారం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో డ్రైనేజీ మరియు పారిశుద్ధ్య పరిస్థితులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో డ్రైనేజీ అవుట్లెట్లు సక్రమంగా లేకపోవడంతో మురికినీటి ప్రవాహం అంతరాయం కలుగుతోందని, వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం అసలుండకూడదని, ప్రజారోగ్య పరిరక్షణ కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో సర్వేయర్ రామకృష్ణ, ఎమ్మార్వో సునీల్ కుమార్, ఏ సి టీ సీతారాం, యమ్ ఇ వెంకటరమణ, మున్సిపల్ టిపిఓ జగదీష్, చాపల రమేష్, అడ్డగర్ల సురేష్, మద్దాల మణికుమార్, పైబోయిన వెంకటరమణయ్య, రామశెట్టి సురేష్, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్ ను ప్రజలందరూ ఉపయోగించుకోవాలి

★ మాజీ జెడ్పిటిసి పాలూరి బోసుబాబు



**గోకవరం, పెన్ పవర్,నవంబర్ 27:** నేడు ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని మండల మాజీ జడ్పిటిసి సభ్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పాలూరి బోసుబాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల యొక్క సమస్యలను తెలుసుకుని సత్వర పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని తీసుకుందని అందులో భాగంగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా శుక్రవారం ఉదయం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కు ప్రజలందరూ వచ్చి తమ సమస్యలను వినతిపత్రం రూపంలో అందించి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ద్వారా పరిష్కరించుకోవాల్సిందిగా కోరుచున్నానని, ప్రజా నాయకుడు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఎటువంటి ప్రజల సమస్యలనైనా పరిష్కరించే సత్తా ఉన్న నాయకుడని బోస్ తెలియజేశారు.

# ర్యాలి క్షేత్రాన్ని దర్శించిన డిప్యూటీ సెక్రటరీ అనురూప్




**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్27:**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న పురాతనమైన ఆలయం శ్రీ జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారి దేవలయం బుధవారం కేంద్ర పర్యావరణ, అరణ్య, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ డిప్యూటీ సెక్రటరీ కె.కె. అనురూప్ భట్టాచర్య ప్రత్యేకంగా విచ్చేసి స్వామివారిని దర్శించుకొన్నారు.ఆలయ ప్రాంగణానికి చేరుకున్నారు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలుకుతూ వేద మంత్రోచ్చారణల మధ్య ఆలయం లోనికి తీసుకువెళ్లారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం చేయించుకున్నారు. ర్యాలి గ్రామంలోని ఈ క్షేత్రం యొక్క పవిత్రత, చారిత్రక ప్రాధాన్యం గురించి ఆలయ అధికారులు ఆయనకు వివరించారు.

ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, భక్తులకు అందిస్తున్న సేవలు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల గురించి డిప్యూటీ సెక్రటరీకి ఆలయ అధికారి బి. వెంకట రవణమూర్తి సమగ్రంగా తెలియజేశారు.దేవస్థానం సందర్శన అనంతరం శ్రీ అనురూప్ భట్టాచర్యకు శ్రీ స్వామి వారి శేషవస్త్రం, ప్రతిమా చిత్రపటం అందజేసి ఆలయ అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ సేవలు, పరిశుభ్రత, భక్తుల సౌకర్యాలు ప్రశంసించారు. డిప్యూటీ సెక్రటరీని దర్శించుకునేందుకు గ్రామ ప్రజలు, భక్తులు భారీగా తరలి వచ్చారు. భక్తులతో ఆయన స్వల్పంగా మాట్లాడుతూ దేవస్థాన అభివృద్ధికి అవసరమైన సూచనలను కమిటీ సభ్యులు తీసుకుని అమలు చేయాలని సూచించారు. ర్యాలి క్షేత్రం ఆధ్యాత్మికంగా ప్రసిద్ధి చెందిందని, ఇక్కడికి విచ్చేసి స్వామివారి దర్శనం పొందడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు.

# జిల్లాలో 1.61 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

జేసి వై మేఘూ స్వరూప్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 27:**జిల్లాలోని 18 మండలాల్లో ఏర్పాటు చేసిన 201 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా, ఇప్పటివరకు 21,794 రైతుల నుంచి 1,61,611.920 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తి చేసినట్లు జేసి వై మేఘూ స్వరూప్ తెలిపారు. జిల్లాలో ఖరీఫ్ 2025%-%2026 ధాన్యం సేకరణకు సంబంధించిన వివరాలను సంయుక్త కలెక్టర్ వై. మేఘ స్వరూప్ వెల్లడించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో వరి సేకరణ అంచనా 4 లక్షల మెట్రిక్ టన్నులుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈనెల 27 వరకు 34,737 కొనుగోలు కూపన్లు రైతులకు జారీ చేసామన్నారు.

కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రభుత్వం నిర్ణయించిన 48 గంటల గడువులోపే మొత్తం 10,008 మంది రైతులకు రూ.172.85 కోట్లు చెల్లింపులు చేసినట్టు తెలిపారు. జిల్లాలోని 157 రైస్ మిల్లులు ఈ కొనుగోలు ప్రక్రియలో పాల్గొంటు న్నాయని స్పష్టం చేశారు.రైతులు తమ ధాన్యాన్ని 17 శాతం తేమ వరకు ఆరబెట్టుకోవాలని సూచించారు. సేకరణకు అవసరమయ్యే గోనె సంచులు జిల్లాలోని 212 ఆర్ ఎస్ కే కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారం కామన్ వెరైటీకి రూ.2,389/-
గ్రేడ్-ఏ వెరైటీకి రూ.2,369/-
చెల్లింపులు జరుగుతున్నాయన్నారు.

రైతుల తరఫున ప్రభుత్వం చెల్లించే సేవల ప్రకారం గోనె సంచి వినియోగ ఛార్జీ ఒక్కింటికి రూ.4.74, హమాలీ ఛార్జీ క్వింటాకు రూ.22.00 గా నిర్ణయించినట్లు వివరించారు. ధాన్యం కొనుగోలు ఫిర్యాదులు, సందేహాల పరిష్కారం కోసం జిల్లా కలెక్టరు కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. కంట్రోల్ రూమ్ ఉదయం 8.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు పనిచేస్తుందన్నారు. రైతులు 8309487151 నంబర్కు సంప్రదించవచ్చునని తెలియ చేశారు.

# ఎగ్జిక్యూటివ్ మెంబర్లకు శిక్షణ ఇస్తున్న జిలానీ.

**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 27:**సీతానగరం మండలంలోని స్థానిక మండల సమాఖ్య నందు విజన్ కార్యాలయంలో భాగంగా యాన్యుల్ యాక్షన్ ప్లాన్ 2 తయారు చేయుటకు 59 మంది మండల సమాఖ్య కార్య నిర్వాహక సభ్యులుకు 4 రోజులు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ పి యం జిలానీ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 8 అంశాల పట్ల ప్రత్యేక శిక్షణలో చర్చించి ప్రణాళిక సిద్ధం చేయాలని అంశాల వారిగా వివరించారు. వీటిలో ఆరోగ్యం, విద్యా, వ్యవసాయం, సంపద సృష్టి, ప్రవర్తనలో మార్పు, సుస్థిర జీవనోపాదులు,సామాజిక భద్రత వంటి అంశాలు మీద రాబోయే సంవత్సర కాలంలో మన గ్రామ సంఘం సభ్యులకు ఏమి అవసరమో అనేది ప్రణాళిక సిద్ధం చేయాలని తద్వారా కావలసిన సొమ్ము ముందుగా అంచనా వేసి బడ్జెట్ అంచనా తయారు చేసి తీర్మాబం చేయాలని తదుపరి యన్ ఆర్ ఎల్ ఎం వారికి నివేదిక పంపడం జరుగుతుంది అన్నారు. అయితే గ్రామ సంఘం పరిధిలో సమావేశం ఏర్పాటు చేసి అర్హత కలిగిన మరియు అవసరాల బట్టి సభ్యురాలు వారిగా నివేదిక తయారు చేసి మండల సమాఖ్య వారికి ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు శ్రీమతి కందికట్ల అరుణ కుమారి, కార్యదర్శి రోంగలి దుర్గా దేవి నాయుడు,సిసిహరిబాబు, లక్ష్మీ, వెంకట లక్ష్మీ మరియు గ్రామ సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు



## పుట్టినరోజు సందర్భంగా పూల మొక్కల పంపిణీ



**పెన్ పవర్ ఉంగుటూరు నవంబర్ 27**
నాచుగుంట పంచాయతీ పరిధిలోని కొత్తగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కర్రీ వెంకటలక్ష్మి మనవడు ధీరు పుట్టినరోజు సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా పూల మొక్కలను పంపిణీ చేశారు. గురువారం పాఠశాల ఆవరణలో రూ.3 వేల విలువైన పూల మొక్కలను అందించి, విద్యార్థులతో కలిసి నాటించారు.

ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, పుట్టినరోజు వంటి ప్రత్యేక దినాలను సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : ఎమ్మెల్యే ధర్మరాజు




**పెన్ పవర్ ఉంగుటూరు నవంబర్ 26:**బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పిలుపునిచ్చారు. ఉంగుటూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పత్రాలను ఆయన ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బాల్య వివాహాలు బాలికల జీవితాలను అంధకారంలోకి నెడతాయని, చదువు, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు. బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రభుత్వం చేపట్టిన అవగాహన కార్యక్రమాలను మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. 100 రోజులపాటు వ్యతిరేక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో భాజపా ఉంగుటూరు నియోజకవర్గ కన్వీనర్ శరణాల మాలతీ రాణి, ఐసీడీఎస్ భీమడోలు ప్రాజెక్టు సీడీపీవో ఎంఎస్ రాజశేఖర్, సూపర్వైజర్లు బివి శ్రీలక్ష్మి, ఎం. భాగ్యలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు వరలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి ఐసిడీఎస్ సిడిపిఓ టి.ఎల్. సరస్వతి




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 27.**బాల్య వివాహాలను నిర్మూలించి బాల్య వివాహ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసిడీఎస్ సిడిపిఓ టి.ఎల్. సరస్వతి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ స్థాయి, సిఎమ్‌పీవోలకు బాల్య వివాహాల నివారణ, గుడ్ టచ్-బ్యాడ్ టచ్ అవగాహన, అలాగే బాల్యంలో వివాహాలు జరిగినప్పుడు ఎదురయ్యే శారీరక, మానసిక మరియు ఆర్థిక సమస్యలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఇందులో మాట్లాడుతూ సరస్వతి, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను ప్రతి నెల మొదటి మరియు మూడవ శుక్రవారం నిర్వహించి బాల్యవివాహాలపై చైతన్యం కల్పిస్తామని తెలిపారు. చిన్న వయసులో పెళ్లి చేయడం తీవ్ర అనర్థాలకు దారి తీస్తుందని, ఇలాంటి చర్యలకు తల్లిదండ్రులు దూరంగా ఉండాలని కోరారు. బాల్యవివాహాలు బాలికల భవిష్యత్తు నాశనం చేస్తాయని, పెద్దయ్యాక మాత్రమే వివాహం జరగాలని సూచించారు.

జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాలు, దేశాలకు వెళ్లే కుటుంబాలు తమ బాలికలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె కోరారు.

ఎంపీడీవో చంద్రశేఖరం మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన నేపథ్యంలో ఇంటర్నెట్, కంప్యూటర్లు, మొబైల్ ఫోన్ల వినియోగంతో పిల్లలు తప్పుదారులు పడే ప్రమాదం ఉందని, తల్లిదండ్రులు క్రమం తప్పకుండా వారి మీద పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. గ్రామాల్లో చైతన్యం పెరిగితే ప్రభుత్వం చేస్తున్న కృషికి మరింత ఫలితం ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు డి. ఎస్తేరు రాణి, జి. బేబీ, సి.హెచ్. దుర్గభవాని, శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## తుని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యనమల దివ్యను కలిసిన కొత్త కొండబాబు



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 27:** జగ్గంపేట గ్రామానికి చెందిన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబును తుని నియోజకవర్గంలోని కోటనందూరు మండలం బూత్ కమిటీల అబ్జర్వర్ గా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం బాధ్యతలు అప్పగించింది. దీనిలో భాగంగా గురువారం తేటగుంటలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో రాష్ట్ర ప్రభుత్వ విప్, తుని ఎమ్మెల్యే యనమల దివ్యను కొండబాబు మర్యాదపూర్వకంగా కలిసి కోటనందూరు బూత్ కమిటీల పై చర్చించారు. అనంతరం కోటనందూరు మండలం వెళ్లి అక్కడ మండల నాయకులు అందర్నీ కలిసి బూత్ కమిటీలు బలోపేతానికి బూత్ వ్యవస్థ పటిష్టతకు క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీలతో కార్యాచరణ రూపొందించారు.

## అంగన్వాడీ చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు



**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 27:**బలవర్ధకమైన పోషక ఆహారాన్ని అందించినప్పుడే చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని మండల వైద్యాధికారి డాక్టర్ ఏవికే చైతన్య అన్నారు. మండలంలోని గురువారం అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతోపాటు ప్రాథమిక విద్య నేర్చుకుంటున్న ఆరేళ్ల లోపు చిన్నారులకు వైద్య పరీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏవికే చైతన్య మాట్లాడుతూపరిశు భ్రత పాటించడంతో పాటు సమతుల ఆహారం తీసుకుంటే ఆరోగ్యాన్ని సంరక్షించుకోవ చ్చునిఅన్ని అంగన్‌వాడీ కేంద్రా లలో ఉన్న పిల్లల ఎత్తు, బరువును పరిశీలించి వైద్య పరీక్ష లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు

**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 27:**బలవర్ధకమైన పోషక ఆహారాన్ని అందించినప్పుడే చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని మండల వైద్యాధికారి డాక్టర్ ఏవికే చైతన్య అన్నారు. మండలంలోని గురువారం అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతోపాటు ప్రాథమిక విద్య నేర్చుకుంటున్న ఆరేళ్ల లోపు చిన్నారులకు వైద్య పరీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏవికే చైతన్య మాట్లాడుతూపరిశుభ్రత పాటించడంతో పాటు సమతుల ఆహారం తీసుకుంటే ఆరోగ్యాన్ని సంరక్షించుకోవ చ్చునిఅన్ని అంగన్‌వాడీ కేంద్రా లలో ఉన్న పిల్లల ఎత్తు, బరువును పరిశీలించి వైద్య పరీక్ష లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సైబర్ క్రైమ్ ముఠా భేడా “డిజిటల్ అరెస్ట్” పేరిట భారీ మోసం

- 13 మంది అరెస్టు 62 లక్షల రూపాయల నగదు, మొబైళ్లు, ల్యాప్‌టాప్‌ల స్వాధీనం జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఐపీఎస్







**భీమవరం, పెన్ పవర్, నవంబర్ 27.**కంబోడియా కేంద్రంగా పనిచేస్తూ “డిజిటల్ అరెస్ట్” పద్ధతిలో కోట్లాది రూపాయల మోసాలకు పాల్పడుతున్న అంతర్జాతీయ సైబర్ నేర ముఠాను పశ్చిమగోదావరి జిల్లా పోలీసులు భేడా చేశారు. జిల్లాలోని భీమవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నవంబర్ 17న రిటైర్డ్ ప్రొఫెసర్‌ను లక్ష్యంగా చేసుకుని 78,60,150-ను మోసగించిన కేసును విచారించిన పోలీసు బృందాలు, మోసపూరితంగా పొందిన మొత్తంలో సుమారు రూ. 61.35 లక్షలను రికవర్ చేయడంలో విజయవంతమయ్యాయి.

జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి ఐపీఎస్ స్వయంగా పర్యవేక్షణ చేస్తూ, 7 ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి విచారణ చేపట్టగా, బెంగుళూరు, హైదరాబాద్, విశాఖ, ఖమ్మం తదితర ప్రాంతాలకు చెందిన 13 మంది నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 42 లక్షల నగదు, 15 మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, బ్యాంకు డాక్యుమెంట్లు, పాస్‌పోర్ట్‌లు, డిజిటల్ సాక్ష్యాలు స్వాధీనం చేసుకున్నారు. వివిధ బ్యాంక్ ఖాతాల్లో ఉన్న రూ. 19,35,231 ఫ్రీజ్ చేశారు.

పత్రికా సమావేశంలో మాట్లాడిన ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఐపీఎస్, “డిజిటల్ అరెస్ట్ అనే పదం చట్టంలో ఎక్కడా లేదు. ఇది సైబర్ నేరగాళ్ల కొత్త మోసపూరిత పద్ధతి” అని స్పష్టం చేశారు. “ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాంకు వివరాలు, పిన్, ఓటీపీలు ఎవరికీ ఇవ్వొద్దు. అనుమానాస్పద కాల్స్ వస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయండి లేదా సైబర్ హెల్ప్‌లైన్ 1930కి సమాచారం ఇవ్వండి” అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ ముఠా రూపొందించిన “కార్డ్ డీల్” అనే నూతన పద్ధతిలో ఇతరుల బ్యాంక్ ఖాతా వివరాలను కమీషన్‌పై సేకరించి, వాటి ద్వారా మోసపూరిత డబ్బు మార్పిడి చేసినట్టు విచారణలో తేలింది. వీడియో కాల్ ద్వారా నకిలీ సుప్రీం కోర్టు డాక్యుమెంట్లు చూపి భయపెట్టి డబ్బులు బదిలీ చేయించడమే వీరి ప్రధాన వ్యూహమని పోలీసులు తెలిపారు.

### అరెస్టైన నిందితులు

బెంగళూరు, హైదరాబాద్, విశాఖ, ఖమ్మం, అనంతపురం ప్రాంతాలకు చెందిన 13 మంది అరెస్టు కాగా, ప్రధాన నిందితుడు రహతే జె. నయన్ (ముంబై) పరారీలో ఉన్నాడు.

సైబర్ ముఠాను ఛేదించడంలో విశేష పాత్ర పోషించిన టూ టౌన్ ఇన్స్పెక్టర్ జి. కాళీచరణ్, ఇన్స్పెక్టర్లు ఎం. నాగరాజు, బి. శ్రీనివాసరావు, వి. జగదీశ్వరరావు, ఎస్ఐలు మరియు వారి బృందాలను ఎస్పీ అభినందించి రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో మెనూ సక్రమంగా అమలు చేయాలి





* ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ రాజ్

**రంపచోడవరం, పెన్ పవర్ నవంబర్ 27 :-** ఏజెన్సీ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలలో విద్యార్థులకు మెనూ పక్కాగా అమలు చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బచ్చు స్మరణ్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రంపచోడవరం మండలం ఇర్లపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి ఆకస్మింగ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో ప్రతి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఎప్పటికప్పుడు వేడివేడి ఆహార పదార్థాలు తయారు చేసి అందజేయాలని ఆయన అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రతిరోజు మెనూ పక్కగా చేయాలని ఆయన అన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు కాచి చల్లార్చిన నీళ్లు ప్రతిరోజు అందజేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం లెసన్ ప్లాన్లు ప్రకారం ఒకటికి రెండుసార్లు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయుల పాఠాలు చెప్పాలని ఆయన అన్నారు. ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. పాలు గుడ్లు, కోడి మాంసం, కాయగూరలు, నిత్యవసర సరుకులు వండర్లు ఏ విధంగా సరఫరా చేయుచున్నది ఆయన ఆరా తీశారు. విద్యార్థులతో ప్రాజెక్ట్ అధికారి భోజనం చేసి ఆహార పదార్థాలు బాగున్నది లేనిది విద్యార్థులను ప్రాజెక్ట్ అధికారి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎవరికైనా అనారోగ్యంగా ఉన్న వెడల వెంటనే ఆసుపత్రులకు తీసుకువెళ్లి వైద్య చేయించాలని ఆయన అన్నారు. అనంతరం తామరపల్లి, నూనెపల్లి, మీదుగా కొండపల్లి మారుమూల గ్రామానికి రహదారి ఏర్పాటు చేసే విధంగా ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఎన్ని కిలోమీటర్లు ఉన్నది, ఎక్కడెక్కడ వంతెనలు ఏర్పాటు చేయవలసి ఉన్నది నివేదికల తయారుచేసి సమర్పించాలని సంబంధిత అధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ప్రాజెక్ట్ అధికారి వారి వెంట గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ. శ్రీనివాసరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చైతన్య, ప్రధాన ఉపాధ్యాయులు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# భీమడోలు పంచాయతీ పై కొత్తపల్లి చంద్రమౌళి ఆరోపణలు అవాస్తవం







* అసత్య ప్రచారాలతో రెచ్చిపోతున్న సోషల్ మీడియా గ్రూపులు
* సర్పంచ్ సునీత మాన్సింగ్, కార్యదర్శి తనుజ వివరణ

**ఏలూరు నవంబర్ 27 పెన్ పవర్ :** ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు మండలం భీమడోలు గ్రామపంచాయతీ సర్పంచ్,కార్యదర్శి పై కొత్తపల్లి చంద్రమౌళి చేసి ఆరోపణలలో వాస్తవం లేదని, భీమడోలు పంచాయతీ ప్రెసిడెంట్ పాము సునీత మాన్సింగ్ , కార్యదర్శి కె. వి ఎల్ తనూజ వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటినుండి తాను గ్రామంలోని గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులను, కూటమి పార్టీల నాయకులు అందరినీ కలుపుకొని గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని గ్రామ సర్పంచ్ పాము సునీత మాన్ సింగ్ తెలిపారు. గ్రామ అభివృద్ధి పై గ్రామానికి చెందిన చంద్రమౌళి అనే వ్యక్తి గ్రామ సర్పంచ్ పై, పంచాయతీ కార్యదర్శి పై కార్యదర్శి పై నిరాధార ఆరోపణలు చేస్తూ, గ్రామ పంచాయతీలో రూ.2 కోట్లు అవినీతి జరిగిందని, జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారికి, తప్పుడు ఫిర్యాదులు చేసి గ్రామ పంచాయతీ, పాలకవర్గంపైన, పంచాయతీ కార్యదర్శి పైన తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో జరుగుచున్న అభివృద్ధి కార్యక్రమాల పనితీరును, మండల స్థాయిలో ఎంపీడీవో, డివిజన్ స్థాయిలో డి ఎల్ పి ఓ , జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా ఉన్నతాధికారి కలెక్టర్ గ్రామాన్ని సందర్శించి గ్రామంలో జరుగుచున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తున్నారన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు , ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులకు నిధులు గ్రామ సర్పంచ్ తీసుకురావడం జరుగుతోందని, ఆ నిధులతో గ్రామంలో సిసి రోడ్లు, సంపద కేంద్రాలు, గ్రావెల్ రోడ్లు, వారపు సంత మార్కెట్, అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కొళాయిలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యత ఇచ్చి గ్రామాన్ని ఆరోగ్యకర వాతావరణంలో ఉంచుతున్నామన్నారు. గ్రామ పంచాయతీలు నిధులు దుర్వినియోగం జరిగాయని వచ్చిన ఆరోపణలపై అధికారులు విచారణ చేశారని, ఆ వివరాలు విచారణ అధికారులు వెల్లడించకుండానే, ఎటువంటి ఆధారాలు లేకుండా సోషల్ మీడియాలో ఇటువంటి దుష్ప్రచారం చేయడం చాలా బాధాకరమన్నారు. ఇటీవల గ్రామంలో జరిగిన జాతర నిర్వహణలో లక్షలాది మంది భక్తులు గ్రామానికి విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొందారాని, జాతర ఉత్సవాలకు జిల్లా తో పాటు ఇతర జిల్లాలల నుండి వచ్చిన భక్తులకు ఇటువంటి అసౌకర్యం కలుగుకుండా, వారికి సేవలందించడానికి మండలంలోని ఇతర ప్రాంతాల నుండి సిబ్బందిని వినియోగించి సేవలందించడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధిలో భాగంగా ఖర్చులు, వగైరా సహజంగా ఉంటాయని,వీటి విషయమై ఒకరంటే ఒకరికి గిట్టక మరియు నోటికి ఎంత వస్తే అంత మాట్లాడి సోషల్ మీడియా గ్రూపుల్లో షేర్ చేసి నిజా నిజాలు తెలియకుండా అసత్యాలు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం అని, ఇలాంటి ఆరోపణల చేయడంపై సదరు వ్యక్తులు ఏదైనా ఆఘాయిత్యం చేసుకుంటే. దీనికి ఎవరు బాధ్యుత వహిస్తారని మీడియా మీడియా సమావేశంలో భీమడోలు పంచాయతీ కార్యదర్శి కాకి వెంకటలక్ష్మి తనుజ ప్రశ్నించారు. ఇటీవల సోషల్ మీడియా గ్రూపులు విచ్చలవిడిగా రెచ్చిపోతున్నాయని, వీటిని నియంత్రించాల్సిన అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.పంచాయతీ పరిధిలోని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా,ఓహెచ్ ఆర్ ల రిపేర్లు, పైప్ లైన్ రిపేర్ పనులు, డ్రైనేజీలలో పారిశుద్ధ్య పనులను నిర్వహణకు, జెసిబి తో కచ్చా డ్రెయిన్ త్రవ్వించడం ప్రకృతి వైపరీత్యాలు తుఫాన్, అధిక వర్షాలు వచ్చినప్పుడు, విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడినప్పుడు ప్రజలకు ఇబ్బందులు లేకుండా, ఇన్వర్టర్లు గాని జెనెరేటర్లు,ఏర్పాటు చేసి వనజాధికారుల, కూటమి పార్టీల నేతల ఆదేశాల మేరకు ప్రజలకు అసౌకర్యం కలగ తక్షణ చర్యలు చేపట్టి తక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గ్రామంలో అంతా డెంగ్యు, మలేరియా లాంటి విష జ్వరాలు ప్రబల కొండ సచివాలయం ఆరోగ్యశాఖ సిబ్బందితో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు గ్రామం లోని తాగునీటిని గ్రామ ప్రజలే కాకుండా, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా తీసుకెళ్తూ ఉంటారన్నారు.

గ్రామంలో దోమల నివారణకు ఫాగింగ్, ఇతర రసాయనాలు, డ్రైనేజీలలో తీసిన సిల్ట్ పై ముగ్గు జల్లడం వంటి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. జనసేన నాయకులు సత్య కృష్ణ మాట్లాడుతూ :భీమడోలు సెక్రెటరీ తనుజా వచ్చిన సంవత్సర కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని తర్వాత గ్రామంలో 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే జాతరలో ఎటువంటి అసౌకర్యం లేకుండా గ్రామంలో రోడ్లు,వారపు సంత మార్కెట్ అభివృద్ధి కార్యక్రమాలు. అలాగే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేశారని తెలిపారు. గ్రామంలోని ఒక వ్యక్తి సర్పంచ్, సెక్రటరీలపై కోటి రూపాయలు అవినీతి జరిగిందని ఆరోపణలు అవాస్తవాలని ఖండించారు.

# సంక్రాంతి నాటికి రోడ్డు పనులు, మంచి నీటి సరఫరా పనులు పూర్తి చేయాలి..

**అధికారులకు సూచనలు ఇచ్చిన ఎమ్మెల్యే బత్తుల..**

**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 27:**సంక్రాంతి నాటికి రోడ్డు పనులు, మంచి నీటి సరఫరా పనులు పూర్తి చేయాలి అధికారులకు ఎమ్మెల్యే బత్తుల ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా పుష్కరాలు- 2027 కి రోడ్డు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి అని వేసవిలో మంచినీటి సరఫరా లో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.

ఇప్పటికే ప్రతిపాదించిన మౌలిక సదుపాయాల పనులు వారం రోజుల్లో ప్రారంభించేలా చూడండి.వివిధ పనులు శంకుస్థాపనల కార్యక్రమం రూపొందించాలి.ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యూ ఎస్ , పి ఆర్ ఈ,పి ఐ ఈ, ఇంజనీరింగ్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో గురువారం రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తన కార్యాలయం లో సమీక్ష సమావేశం నిర్వహించారు.రోడ్ల పటిష్ట పరచడం, విస్తరణ పనులు ప్రతిపాదించాలని అందులో ముఖ్యంగా

రాజానగరం, బూరుగుపూడి రోడ్డు, దివాన్ చెరువు,పుణ్యక్షేత్రం రోడ్డు, రాజనగరం రోడ్డు, చినకొండేపూడి రోడ్డు, మోరంపూడి, పుణ్యక్షేత్రం రోడ్డు, కోరుకొండ,నాగంపల్లి రోడ్డు, కలవచెర్ల రోడ్డు, రాపాక,చిన కొండేపూడి రోడ్డు, చక్రద్వారబంధం రోడ్డు, శ్రీరాంపురం,పోలీస్ క్వార్టర్స్ రోడ్డు, శ్రీక్రిష్ణ పట్నం,పిడింగొయ్యి రోడ్డు,రాజోలు, కొండగుంటూరు రోడ్డు, శ్రీక్రిష్ణ పట్నం, కానవరం రోడ్డు నరసాపురం,కనుపూరు రోడ్డు, బుచ్చింపేట - గదరాడ రోడ్డు పనులు ప్రతిపాదించాలని తెలిపారు.ఇప్పటికే పూర్తి చేసిన పంచాయతీ రాజ్ రోడ్లను శంకుస్థాపనలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. కొత్త గా మరో కోటి రూపాయల అంచనాలతో వివిధ గ్రామాల్లో రోడ్డు పనులు, నీటి సరఫరా పనులు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. రూ.30కోట్ల తో పుష్కరాలలో పి.ఆర్. రోడ్లు పనులు ప్రాధాన్యత ప్రకారం తయారు చేయాలని అధికారులకు తెలిపారు.



ఇప్పటికే ప్రతిపాదించిన బరియల్ గ్రౌండ్స్ పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు.

బూరుగుపూడి, మునగాల,దోసకాయలపల్లి, కోటి కేశవరం, నరసాపురం, జంబుపట్నం లలో చేపట్టిన మంచి నీటి సరఫరా పనులు వేగవంతం చేయాలన్నారు.

దివాన్ చెరువు, తోకాడ,మల్లంపూడి,ముక్కినాడ లో మంచి నీటి సరఫరా పనులు సమీక్షించారు.

భవిష్యత్తులో మంచి నీటి సరఫరాకి ఇబ్బంది లేకుండా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ప్రతిపాదన ప్రభుత్వం నకు నివేదించామని తెలిపారు.

# మాజీ ఎంపీపీ తల్లి మృతి



**వై రామవరం, పెన్ పవర్,నవంబర్ 27 :** వై.రామవరం మాజీ ఎంపీపీ గొర్లె శ్రీకాంత్ తల్లి లీలావతి (75) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

రాజమండ్రిలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందారని అన్నారు. గురువారం ఉదయం మృతదేహాన్ని వైరామవరంలో ఉన్న స్వగృహానానికి తీసుకువచ్చారని అన్నారు. తల్లి పార్థివ దేహాన్ని పలువురు సందర్శించి సంతాపం ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యేలు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబు రమేష్, ప్రస్తుతం ఎమ్మెల్యే శిరీష దేవి భర్త విజయభాస్కర్ పుష్పగుచ్ఛం ఉంచి సంతాపం ప్రకటించారు.

# వైద్య ఖర్చులకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక సాయం



**తాళ్ళపూడి, పెన్ పవర్, నవంబర్ 27:**

ప్రమాదవశాత్తు డాబా పైనుంచి పడి, రెండు కాళ్ళు విరిగి, వెన్నుపూస దెబ్బతిని, పెద్దేవం గ్రామానికి చెందిన జవ్వాది గంగాభవాని కి ఇటీవల ఆపరేషన్ జరిగింది. మెడిసిన్, వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న పెద్దేవం ఆమెకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరపున 6 వేల రూపాయలు, వాసిబోయిన చంద్రయ్య వెయ్యి రూపాయలు, తోట రామకృష్ణ వెయ్యి రూపాయలు, చెరుకు ఆంజనేయులు 500 రూపాయలు, గెడ్డం సాయిబాబా 500 రూపాయలు కలిపి మొత్తంగా 9 వేల రూపాయల ఆర్థికసాయం అందజేయడమైనది సంస్థ అధ్యక్షుడు వెలుగుబంటి శ్రీనివాస్ తెలిపారు. కష్టాల్లో ఉన్నవారి ఒక్క కన్నీటిబొట్టునైనా తుడవాలన్నదే మానవత ధ్యేయమని అన్నారు. సంస్థ అధిక మొత్తం విద్య, వైద్య సేవల కోసం ఖర్చు పడుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా తోట రామకృష్ణ మాట్లాడుతూ కష్టాల్లో, ఆపదలో ఉన్నవారు మానవతను ఆశ్రయిస్తే తగు సహాయం చేస్తామని అన్నారు. సంస్థ ఫౌండర్ రామచంద్రారెడ్డి ఆశయాల మేరకు మానవులకు సేవ చేయడమే సంస్థ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సనపల రాజశేఖర్, అప్పన వీరహనుమంతురావు, సాయన సుబ్బారావు తదిరులు పాల్గొన్నారు.ద

## విద్యార్థులచే మాక్ పార్లమెంట్ - ప్రశంసల వెల్లువ






**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 27.**

తాడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు బుధవారం నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమం ఆకట్టుకుంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలను ప్రతిబింబిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన హావభావాలు, ప్రశ్నలు, చలోక్తులు సభను దద్దరిల్లించాయి.

అమరావతిలో మాక్ అసెంబ్లీ నిర్వహించిన నేపథ్యంలో, అదే తరహాలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎలాంటి ముందస్తు ప్రిపరేషన్ లేకుండా, ఉపాధ్యాయులు అప్పటికప్పుడు రూపొందించిన పార్లమెంటు ఘట్టాన్ని చిన్నారులు అత్యుత్తమంగా ప్రదర్శించారు. దేశ పార్లమెంట్‌లో జరిగే చర్చలు, విధానపరమైన నిర్ణయాలు, ప్రతిపక్ష-అధికార పక్షాల మధ్య జరిగే వాగ్వాదాలను విద్యార్థులు అనుకరించే ప్రయత్నం చేయడం విశేషం.

వందేమాతరం గీతంతో ప్రారంభమైన ఈ మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ లాలి బిబి, ఉపాధ్యాయ సిబ్బంది పర్యవేక్షించారు.

కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

## కేంద్ర కారాగారం నుంచి ఇద్దరు జీవిత ఖైదీలు విడుదల

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ నవంబర్ 27:**రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వు మేరకు ఇద్దరు జీవిత ఖైదీలు గురువారం విడుదలైనట్లు రాజమహేంద్రవరం కేంద్ర కారాగార పర్యవేక్షణాధికారి ఎస్. రాహుల్ గురువారం తెలిపారు. విడుదలైన ఖైదీలలో కటికిరెడ్డి నాగేశ్వరరావు, మద్దూరి సువర్ణరాజు అని ఆయన వెల్లడించారు.

# 1 కోటి 60 లక్షలతో పురుగుమందుల పరీక్ష ప్రయోగశాల భవనానికి శంకుస్థాపన





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 27.** తాడేపల్లిగూడెం వ్యవసాయ శాఖ కార్యాలయ సముదాయంలో రూ. 1 కోటి 60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న పురుగుమందుల పరీక్ష ప్రయోగశాల నూతన భవనానికి బుధవారం శంకుస్థాపన కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ప్రయోగశాల భవనం పాడైపోవడంతో పంటలకు అవసరమైన పురుగుమందుల పరీక్షలు నిర్వహించడంలో వ్యవసాయ అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రైతులకు నాణ్యమైన పురుగుమందుల భద్రతను అందించడం కోసం నూతన భవనం నిర్మాణాన్ని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# నిత్యవసర వస్తువులు సక్రమంగా పంపిణీ చేయాలి. ఏఎస్ఓ ఆంజనేయులు




**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 27.** మండల స్థాయి గోదాము నుండి నిత్యావసర వస్తువులను సకాలంలో దుకాణాలకు చేర్చాలని ఏఎస్ఓ ఎం ఆంజనేయులు వాహనదారులకు సూచించారు. గోపాలపురం లో ఉన్న మండల స్థాయి నిత్యావసర సరుకుల గోదామును ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు, హమాలీలకు, వాహనదారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వస్తువుల వివరాలు తెలుసుకొని రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం నిత్యవసర సరుకులు రవాణా చేసే మండల స్థాయి గుత్తేదారులతో , హమాలీలతో ఆయన మాట్లాడుతూ ప్రతి నెల ముగింపులోపు డెలివరీ పూర్తి చేయాలన్నారు. అలాగే అలాగే నిర్దిష్ట సమయానికి చౌక దుకాణాలకుసక్రమంగా సరుకులు అందజేయాలని తెలిపారు. డీలర్ల అభ్యర్థన మేరకు ఖచ్చితమైన తూకంతో సరుకు డీలర్లకు అందజేయలన్నారు. అందువల్ల కార్డుదారులకు నిత్యవసర వస్తువుల పంపిణీలో ఎటువంటి లోపం లేకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం, దేవరపల్లి సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్లు దివాకర్ బాబు, సత్యనారాయణ గోపాలపురం మండల గోదాము ఇంచార్జ్ కొనాల సారీన, హమాలీలు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధితన ప్రధాన ధ్యేయం - సర్పంచ్ తిలక్




**గోపాలపురం/నల్లజర్ల, పెన్ పవర్, నవంబర్ 27.** గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం సింగరాజుపాలెం గ్రామ సర్పంచ్ గద్దె బాలగంగాధర్ తిలక్ అన్నారు. స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు సహకారంతో గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రహదారి పనులను సర్పంచ్ గ్రామ ప్రముఖులతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిలక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చినప్పటి నుండి స్థానిక శాసనసభ్యుల అండదండలతో గ్రామంలో లక్షలాది రూపాయలు హెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ముఖ్యంగా రైతులకు ఇబ్బంది లేకుండా పొలాలు వెళ్లే అనుసంధాన రహదారులు, గ్రామంలో సిమెంట్ రహదారులు, మురికినీటి కాలువల నిర్మాణం, చెరువుగట్టులు పటిష్టం, పచ్చదనం పరిశుభ్రత వంటి కార్యక్రమాలను చేపట్టామన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని చేస్తున్న ఈ పనులకు గ్రామస్తుల సహకారం అందించాలని కోరారు. ముందు ముందు మరిన్ని అభివృద్ధి పనులు చేయనున్నట్లు తెలిపారు. ఆయనవెంట సింగరాజుపాలెం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు దొండపాటి బాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఝాన్సీ రాణి, గ్రామ ప్రముఖులు గారపాటి వెంకటేశ్వరరావు, దొండపాటి కేశవరావు, అయినపర్తి ముసలయ్య, కొట్టూరు బాపిరాజు, దొండపాటి నాని, వామిశెట్టి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి పార్టీ బోలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.



ప్రత్తిపాడు వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.



**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్ 27:** ప్రత్తిపాడు నియోజకవర్గంలో గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు గురువారం ముద్రగడ గిరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడమే కాకుండా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రానున్న రోజుల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముద్రగడను కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి, ఎంపీపీ గొల్ల క్రాంతి సుధాకర్, జడ్పిటిసి బెహరా రాజరాజేశ్వరి, వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీను, ఎంపీటీసీలు ఉమ్మిడి తాతయ్యలు, దాడి చక్రధర్,మొల్లి వీరబాబు,పిల్లా చిన్న,పినిశెట్టి ప్రకాష్,సింద్రపు భాస్కరరావు,మేడసాని సింహాద్రి, తటవర్తి రామన్నదొర, అమరాది కాశీ, జువ్వల సుజాత, బాబులు పలువురువైసిపి నాయకులు ఉన్నారు,

# మదర్ వన్నిని హాస్పిటల్‌కు 10 డయాలసిస్ యంత్రాలు త్వరలో

## లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ చైర్మన్ వి. విజయకుమార్ రాజు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 27.** తాడేపల్లిగూడెంలో ఉన్న మదర్ వన్నిని హాస్పిటల్‌కు 10 అత్యాధునిక డయాలసిస్ యంత్రాలను త్వరలో అందజేయనున్నట్లు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ చైర్మన్, ట్రస్ట్ ఫెలోషిప్ వి. విజయకుమార్ రాజు తెలిపారు. దాదాపు 80 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఈ డయాలసిస్ యంత్రాలను ఏర్పాటు చేయనున్నామని, వీటిని త్వరితగతిన ఆసుపత్రికి అందించే చర్యలు తీసుకుంటున్నామన్నారు.

అలాగే చలంచర్ల మురళి–హరిప్రసాద్ సోదరుల సహకారంతో తాడేపల్లిగూడెం హైవే వద్ద లయన్స్ ఐ హాస్పిటల్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ ఆసుపత్రి నిర్మాణం కోసం ఎకరం స్థలాన్ని చలంచర్ల మురళి సోదరులు విరాళంగా ఇచ్చినట్లు చెప్పారు. భవిష్యత్తులో బ్లడ్ బ్యాంక్‌తో పాటు మల్టీ స్పెషాలిటి ఆసుపత్రిని కూడా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్మించేందుకు చర్యలు చేపడతామని విజయకుమార్ రాజు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మదర్ వన్నిని హాస్పిటల్ సిబ్బంది, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సన్నిధి సూర్యనారాయణమూర్తి, లయన్స్ మాజీ గవర్నర్ డాక్టర్ గట్టిం మాణిక్యాలరావు, పేరిచర్ల మురళీ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి అండర్ 14 బాలికల కబడ్డీ పోటీలకు కనుపూరు విద్యార్థిని ఎంపిక..

## ఆంధ్రప్రదేశ్ తరఫున ఎంపికైన అడబాల చిన్నారి..





**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 27:** కోరుకొండ మండలం కనుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న అడబాల చిన్నారి జాతీయస్థాయి అండర్ 14 బాలికల కబడ్డీ పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికైంది. ఈనెల 22వ తేదీన నుండి 24వ తేదీ వరకు మచిలీపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 14 పోటీలకు ఎంపికైంది. క్రీడాకారిని ప్రభ చిన్నారితో పాటు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు ఆర్ నరసింహ సింహాద్రిని కనుపూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి శ్రీనివాసరావు ఆర్ నరసింహ సింహాద్రిని కనుపూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి శ్రీనివాసరావు ఎంఈఓ కుశలోవదొర, సుజాత, ఉపాధ్యాయుల బృందం, ఎస్ఎంఈ చైర్మన్ బి వీరబాబు గ్రామ సర్పంచ్ రమణ ఉప సర్పంచ్ కామేశ్వరరావు ఎంపిటిసి వీరబాబు చెల్లారావు గ్రామ పెద్దలు అధికారులు పాల్గొన్నారు.

# జీలుగుమిల్లి లో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహణ

## పోలవరం నియోజకవర్గం అంబేద్కర్ వాదుల ఐక్యవేదిక కన్వీనర్ బొంతు రవితేజ ఆధ్వర్యంలో





**జీలుగుమిల్లి, పెన్ పవర్, నవంబర్ 26:** ఎస్సీ ,ఎస్టీ, బీసీ, క్రిస్టియన్ ,మైనార్టీలు ఐక్యంగా ఉంటే రాజ్యాధికారం సాధించుకోవచ్చని ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ మారుమూడి విక్టరీ ప్రసాద్ అన్నారు జీలుగుమిల్లిలో అంబేద్కర్ వాదుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం సక్రమంగా అమలుపరిచితే దానిని రసించిన బిఆర్ అంబేద్కర్ ఆశించినది నెరవేరుతుందని అన్నారు. దేశంలో హక్కులు ,స్వేచ్ఛ, సమానత్వం ఉండాలని రాజ్యాంగంలో రూపొందించారని అన్నారు. కనుక ఐక్యంగా ఉండి రాజ్యా అధికారాన్ని దక్కించుకోవాలని సూచించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాచరచన, చిత్రలేఖను, కుర్చీలాట, డ్రాయింగ్ పోటీలను పెట్టి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. విక్టరీ ప్రసాద్ ని ఉపాధ్యాయులు కందుల ప్రకాష్, గుర్రాల గంగాధర లను ఘనంగా సన్మానించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుల వ్యవక్ష పోరాటా సమితి జిల్లా నాయకులు అందుగుల ఫ్రాన్సిస్, గ్రామ పెద్ద బొంతు వెంకటేశ్వరరావు, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ నాయకులు బురుగు ప్రేమ్ కుమార్, ఆదివాసి నాయకులు చిరి శ్రీను, బీసీ నాయకులు చిట్టి బొమ్మ శ్రీను, సిఐటియు మండల కార్యదర్శి సిట్టి బొమ్మ కొండలరావు, ముస్లిం నాయకులు ఎస్.కె ఇస్మాయిల్, పోలవరం నియోజకవర్గం అంబేద్కర్ వాదులు ఐక్యవేదిక కన్వీనర్ బొంతు రవితేజ ,జె బాపూజీ ,పో నుకుమాటి సాయి గుమ్మల్ల దుర్గారావు, ఈట ,చిట్టిబాబు, కంచర్ల సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు, మహిళలు ,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి నుంచి డిసెంబర్ 4 వరకు జిల్లాలో స్కూల్ బస్సుల ప్రత్యేక డ్రైవ్-జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 27** తూర్పు గోదావరి జిల్లాలోని విద్యాసంస్థల స్కూల్ బస్సుల భద్రతా ప్రమాణాలను తనిఖీ చేయడానికి రవాణా శాఖ నవంబర్ 28 నుంచి డిసెంబర్ 4 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్ తెలిపారు. గురువారం రాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో 2,000 పైగా బస్సులను నాలుగు ప్రత్యేక బృందాలు ఉదయం సాయంత్రం సమయంలో క్షేత్ర స్థాయిలో తనిఖీ చేయనున్నారు. వాహన రిజిస్ట్రేషన్, సీటింగ్ కెపాసిటీ, అనుమతులు, అత్యవసర నిష్క్రమణలు, ఎస్కేప్ హాచ్, అత్యవసర విండోలు, ఫైర్ డిటెక్షన్ అగ్ని నిరోధక వ్యవస్థలు అగ్నిమాపక పరికరాలు, స్పీడ్ గవర్నర్ పనితీరు, పరిశీలిస్తామన్నారు. ఆన్‌బోర్డ్ డయాగ్నస్టిక్స్ నివేదికలు జిల్లా రవాణా శాఖ విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ, లోపాలు కనిపిస్తే వెంటనే సరి చేయాలని, నియమాలు పాటించని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యాసంస్థలు, తల్లిదండ్రులు కూడా పిల్లల రవాణా భద్రతా అంశాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భవిష్యత్తులో మార్గదర్శకాలు అనుసరించి ఎప్పటిక ప్పుడు తనిఖీలు నిర్వహించాల్సిన బాధ్యత యాజమాన్యా లదేనని అధికారులు స్పష్టం చేశారు.

# జనవరి 14న వాడపల్లి కోనసీమ తిరుమలలో గోదాదేవి-రంగనాయకుల కళ్యాణ వైభోగం

**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 27:**కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిచెందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి క్షేత్రంలో ప్రతి సంవత్సరం భోగి పండుగ రోజున నిర్వహించే గోదాదేవి-రంగనాయకుల కళ్యాణ మహోత్సవం,2026 జనవరి 14న అతి వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.ఈ కళ్యాణోత్సవానికి పాల్గొంటే పెళ్లి కాని యువకులు, పెళ్లి కాని యువతులకు శుభ ఫలితాలు కలుగుతాయని, వివాహయోగం త్వరగా కలుగుతుందని శాస్త్రోక్త నమ్మకం ప్రజల్లో బలంగా నెలకొని ఉంది. అందువల్ల ప్రతి సంవత్సరం వేలాది మంది యువత, యువకులు, వారి కుటుంబాలతో కలిసి ఈ వేడుకలో పాల్గొంటారు.

ఆలయంలో ప్రత్యేక అలంకరణలు, పుష్పాలంకరణ, వేదపండితుల మంగళ వాద్యాలు, శాస్త్రోక్త కర్మకాండల మధ్య స్వామివారి సాక్షిగా గోదాదేవి-రంగనాయకుల కళ్యాణం అత్యంత ఘనంగా జరుగనుంది.ఈ సందర్భంగా ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు మాట్లాడుతూ,భోగి పర్వదినం రోజున జరిగే గోదాదేవి-రంగనాయకుల కళ్యాణంలో పాల్గొంటే శ్రీమాలక్ష్మీవారి అనుగ్రహం కలుగుతుందని, వివాహయోగం త్వరగానే ఏర్పడుతుందని భక్తుల్లో ప్రగాఢమైన విశ్వాసం ఉంది.



అందుకే ప్రతి భక్తుడు ఈ మహోత్సవంలో పాల్గొని స్వామివారి కటాక్షం పొందాలని కోరుతున్నాం" అని తెలిపారు.
తేదీ దగ్గరపడుతున్నకొద్దీ వాడపల్లి క్షేత్రంలో ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉందని ఆలయ అధికారులు తెలియజేశారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి మండల యుటిఎఫ్ శాఖ చేయూత





**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్27:**ఆత్రేయపురం గ్రామంలోని ఎం.పి.పి.పి.ఎస్ చినపేట ప్రాంతంలో సోమవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో పమ్మి శాంతకుమారి తాటాకిల్లు పూర్తిగా కాలిపోయి దగ్ధమైంది. కుటుంబం ఆర్థికంగా తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వారికి అండగా నిలుస్తూ మండల యుటిఎఫ్ శాఖ ముందుకు వచ్చింది.మంగళవారం పాఠశాల ఉపాధ్యాయులు పి. త్రిమూర్తులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. జ్యోతి బసు ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి జీవనావసరమైన సహాయక సామాగ్రిని అందజేశారు. యుటిఎఫ్ లక్ష్యాలలో భాగమైన సామాజిక స్పృహను ప్రతిబింబిస్తూ, బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు, కూరగాయలు, వంటసామాగ్రి, దుప్పట్లు తదితరంగా రూ. 2,500 విలువ చేసే సరుకులను యుటిఎఫ్ మండల శాఖ అందించింది.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. జ్యోతి బసు, ఎఫ్.డబ్ల్యు.ఎస్ డైరెక్టర్ ఎస్.వి.వి.ఎన్.ఎస్ ప్రసాద్, యుటిఎఫ్ మండల అధ్యక్షులు టి. రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి సి.హెచ్. సుధాకర్ బాబు, కోశాధికారి కడలి ప్రసాద్, అలాగే ఆఫీస్ బ్యారర్లు కందుల గోవిందరావు, చిప్పాడ సత్యనారాయణ, సబ్బెల్ల సత్యనారాయణ రెడ్డి, కొండేపూడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి కొండరెడ్లసంఘం ముఖ్యకార్యకర్తల సమావేశం

కొండరెడ్లసంఘం చింతూరుడివిజన్,అధ్యక్షులు ముర్లకనకారెడ్డి





**వి.ఆర్.పురం పెన్.పవర్.నవంబర్.27** మండలంలోని జీడిగుప్ప గ్రామంలోగురువారం కనుగల చిన్న శ్రీనివాస్ రెడ్డి,అధ్యక్షతనలోఆదివాసికొండరెడ్ల సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా ఆదివాసికొండరెడ్ల సంఘం చింతూరు డివిజన్ అధ్యక్షులు ముర్ల కనకారెడ్డి మాట్లాడుతూ పోలవరంనుజిల్లాగా రంపచోడవరంను కేంద్రంగాఏర్పాటు చేసినందుకు కొండరెడ్ల,గిరిజనుల తరుపున రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలుతెలిపారు. చింతూరు డివిజన్,పరిధిలోని ఉన్న ఐ.టి.డి.ఏ.ప్రాజెక్టు కార్యాలయంలోసంబంధితఅధికారులుద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా చూడాలని, ఐ.టి.డి.ఏ.కార్యాలయాలో పి.వి.టి.జి.కొండరెడ్లతెగకు సంబందించిన గిరిజనులకుప్రత్యేక నిధులు కేటాయించి ఆర్థికంగాసహాయం సహకారంఅందించాని,గిరిజనులకు తొంబైశాతం సబ్సిడీ యూనిట్స్ మంజూరు చేయాలని, విద్య,వైద్యం,ఉద్యోగ ఉపాధిలో మొదటి ప్రాధాన్యత గిరిజనులకుకల్పించాలని,ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలోముర్లజగపతి రెడ్డి,కెచ్చల సూరపరెడ్డి, కనుగులరవీంద్రారెడ్డి,వల్ల గణపతి రెడ్డి, కనుగుల శ్యామల వెంకట్ రెడ్డి,అందెల శ్రీరామ్,మూర్తిరెడ్డి,ముర్ల చిరంజీవి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 27:**మండల పరిధిలోని సంధిపూడి గ్రామంలో సర్పంచ్ తోట భవానీ వెంకటేశ్వర్లు అధ్వర్యంలో నూతన సచివాలయ భవనాన్ని గురువారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఎనర్జీఎస్ నిధుల ద్వారా రూ.43.60 లక్షలు వ్యయంతో నూతన సచివాలయ భవనం నిర్మించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పలు సంక్షేమ పథకాలు వివరించారు. గ్రామంలోని ప్రజలు, రైతులు, సచివాలయం సేవలను వినియోగించుకోవాలన్నారు. అలాగే సచివాలయం అధికారులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు, డిసి చైర్మన్ మెర్ల గోపాలస్వామి,గ్రామ టిడిపి అధ్యక్షుడు సూరపురెడ్డి పట్టాభి రామయ్య, ఎంపిటిసి సభ్యురాలు తోలేటి సంతోషి, ప్రముఖ వ్యాపారవేత్త వట్టికూటి సతీష్, పినపళ్ళ సర్పంచ్ సంగిత సుభాష్,సొసైటి అధ్యక్షులు వంటిపల్లి సతీష్,నల్లా వెంకన్న, కొత్తపల్లి నగేష్,ఈదల నల్లబాబు, వైట్ల గంగరాజు,ఈదల రాంబాబు, మానేపల్లి శ్రీనివాస్, రామానుజుల శేషగిరిరావు, ముప్పరి వెర్రియ్య, వాసా కాశీ,పామర్తి ఆంజనేయులు, అంగర ఏసు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ, అంగన్వాడీ సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మొయ్యటి నారాయణ



**ప్రత్తిపాడు, పెన్ పవర్, నవంబర్ 27** :ప్రత్తిపాడు మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మొయ్యటి నారాయణ నియమితులయ్యారు. నియోజక వర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో జరిగిన పార్టీ సమావేశంలో ఏఐసీసీ పరిశీలకులు అలీ మేది, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం. సూర్యప్రకాశ్‌రావు లు నారాయణకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి నూతన అధ్యక్షుడు కృషి చేయాలని సూచించారు. యువతను పార్టీ వైపు ఆకర్షించేలా కార్యక్రమాలు చేపట్టాలని, ఎస్సీ వర్గాల అభ్యున్నతికి పార్టీ తీసుకుంటున్న చర్యలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నూతన ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా ఎంపికైన మొయ్యటి నారాయణను పిసిసి సభ్యుడు ధర్నాలకోట శ్రీను, మండల అధ్యక్షుడు కొప్పన కోటేశ్వరరావు, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కొల్లు వీరగణేష్, నాగం బుల్లి వెంకన్నదొర, భీమరాజులు తదితరులు అభినందించారు.

# ఏడువారాల వెంకన్న నిత్య అన్నప్రసాదానికి లక్ష విరాళం

వాడపల్లి క్షేత్రంలో వైభవంగా విశిష్ట పూజలు






**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్27:**కోనసీమ ప్రాంతంలో ఆధ్యాత్మిక శోభను చాటుతున్న వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో బుధవారం విశిష్ట పూజా కార్యక్రమాలు ఎంతో భక్తి, శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఏడు వారాల నోములు నోసుకునే భక్తులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వసంత మండపంలో అష్టోత్తర శతనామ పూజ, నిత్య కళ్యాణం, హారతీ సేవలు అర్చకులు అతి వైభవంగా నిర్వహించారు. వేకువజామున ప్రారంభమైన కార్యక్రమాలు మధ్యాహ్నం వరకు కొనసాగి, భక్తులను ఆధ్యాత్మిక ఆనందంతో నింపాయి.వందలాది మంది భక్తులు స్వామివారి సన్నిధికి చేరుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణం "గోవింద%ౌ% గోవింద%ౌ%" నినాదాలతో మార్మోగింది.స్వామివారి నిత్య అన్నదానాన్ని మరింతగా బలోపేతం చేయాలనే సంకల్పంతో హైదరాబాద్, ఎస్.ఆర్.నగర్‌కు చెందిన ఆవాల వెంకట సుబ్బారావు కుటుంబం సభ్యులు చి. ఆవాల శ్రీ వీర వెంకట లక్ష్మి,
ఇషాన్వి ం 1,00,116 రూ విరాళం అందించారు.ఈ సందర్భంగా ఆలయ పండితులు వేద మంత్రోత్సవాలతో కుటుంబ సభ్యులను ఘనంగా ఆశీర్వదించారు. అర్చకులు స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు.

# ఆకట్టుకున్న అభి నృత్య ప్రదర్శన



**రాజమహేంద్రవరం,పెన్ పవర్ నవంబర్ 27:**సీతానగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో కూచిపూడి నాట్య అద్భుతమైన ప్రదర్శన చేసి అభి తన ప్రతిభను నిరూపిం చుకుందని, హిందూ ధర్మ రక్షక సమితి నాయకులు ఆకుల మణి కాంత్ తెలిపారు చిన్నతనం నుండే తన తల్లి దండ్రుల అభిరుచి మేరకు , గురువ ర్యులు శ్రీ శివ సాయి కూచిపూడి కళా క్షేత్రం నిర్వహికురాలు కళా తపశ్వి తణుకు సాయి మాదవి శిక్షణలో జాతీయ స్థాయిలో జరిగిన కూచిపూడి పోటీల్లో అభి తన ప్రతిభను నిరూ పించుకుంది. అభి గృహంలో తను సాధించిన మెమోంటోలు , సరిఫికెట్లు , మెడల్స్ స్వాగతం పలుకుతుంటాయి . పలువురు కితాబులతో అభిని అభినందించారు. తన నాట్య ప్రతిభ సాయి మాదవి కృషికి తార్కాణమని అభిని చెప్పటం విశేషం. నగర కేద్రంగా శ్రీ శివ సాయి కూచిపూడి కళా క్షేత్రం నిర్వహించడం అభిని కూచిపూడి నాట్యంలో పూర్తి స్థాయిలో ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు సి హెచ్ వెంకట్ , భవానీ లను పలువురు గురువులు అభినందించారు.

అభి హిందూ ధర్మానికి ప్రతీకగా కూచిపూడి నాట్యం పట్ల ఆకర్షింపబడటం చిన్నతనం నుండి పిల్లల్లో హిందూ ధర్మ విలువలను, కూచిపూడి నాట్యం గొప్పతనాన్ని తెలియచేసే విధంగా పాఠశాలలను ప్రభుత్వాలు ప్రోత్సహించాలని. శ్రీ శివ సాయి కూచిపూడి కళా క్షత్రాన్ని ప్రభుత్వాలు గుర్తించాలని ఇప్పటికే శ్రీమతి సాయి మాదవి సారథ్యంలో జాతీయ స్థాయిలోను, రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక పోటీల్లో గోల్డ్ మెడల్స్ , ప్రతిష్టాత్మకమైన మెమోంటోలు , సర్టిఫికెట్స్ సాధించిన ఖ్యాతి సాయి మాదవి సొంతం అభి తో పాటుగా ఎంతో మంది కూచిపూడి విద్యార్థులు ఈ కళా క్షేత్రంలో వారే కావడం ఎంతో గర్వంగా వుందని ప్రముఖులు సాయి మాదవి కృషిని ప్రశంసించారు.

# కల్యాణ మండపానికి భూమి పూజ

కొత్తపేట నియోజకవర్గం జనసేన ఇన్చార్ బండారు శ్రీనివాస్..



**ఆలమూరు,పెన్ పవర్, నవంబర్ 27:**ఆలమూరు మండలంలోని సంధిపూడి గ్రామంలో రూ.లక్షల వ్యయంతో నిర్మించనున్న కల్యాణ మండపానికి కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ గురువారం భూమి పూజ చేశారు. ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల సహకారంతో త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆకాక్షించారు. జనసేన మండల అధ్యక్షులు సురపరెడ్డి సత్య, చింతలూరు సొసైటీ అధ్యక్షులు నల్ల వెంకన్న, సర్పంచ్ లు తోట భవానీ వెంకటేశ్వర్లు,సంగిత సుభాష్, ఎంపీటీసీ తోలేటి సంతోషి, నల్లా వెంకన్న, సలాది రామకృష్ణ, తమ్మన భాస్కరరావు, గారపాటి త్రిమూర్తులు, చల్ల బాబి, దాసరి వీర పండు, కట్టా రాజు, కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## క్రిమి సమహారక మందులు వాడకం తగ్గించాలి

**ఎమ్మెల్యే మద్దిపాటి**



**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 27.** క్రిమిసంహారక మందులు విచ్చలవిడిగా వాడడం వల్ల ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని అసెంబ్లీ బడ్జెట్ ఎస్టిమేట్ కమిటీ సభ్యులు, గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్ రాజు అన్నారు. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా గురువారం విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పురుగు మందులు వాడినటువంటి ఆకు కూరగాయలు చిన్నపిల్లలు తినడం వల్ల ఆరోగ్యం పాడయ్యే అవకాశం ఉందన్నారు. చిన్నపిల్లల శరీరంకు రోగాలను తట్టుకునే శక్తి ఉండదన్నారు. అలాగే బియ్యం ను మెరుగుపట్టి మరీ సన్నగా చేయడం వల్ల పైన ఉండే పొర మొత్తం పోయి వాటిలో ఏ రకమైన పోషకాలు ఉండవన్నారు. అన్ని రకాల ప్రజలకు ఆరోగ్యాన్ని చేకూర్చే విధంగా పంటలు పండించవలసి ఉందన్నారు. అయితే ఇందుకు సంబంధించి అధికారులు నివేదన తయారు చేస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళవచ్చు అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా స్థాయి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ద్రాక్షారామంలో హుండీ లెక్కింపు - 43 రోజుల్లో రూ.43.95 లక్షల ఆదాయం



**రామచంద్రపురం/ద్రాక్షారామం, పెన్ పవర్,నవంబర్ 27:**శ్రీ మాణిక్యాంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈరోజు హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. అక్టోబర్ 15, 2025 నుండి నవంబర్ 27, 2025 వరకు 43 రోజుల వ్యవధిలో ఆలయ హుండీల ద్వారా రూ. 43,95,359 ఆదాయం లభించినట్లు దేవస్థాన సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గా భవాని మీడియాకు తెలిపారు. అలాగే అన్నదాన హుండీ ద్వారా రూ. 52,682 వచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని అంబేద్కర్ కోనసీమ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ వి. సత్యనారాయణ పర్యవేక్షించారు. అలాగే ఓదురు గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వాహణా ధికారి విత్తనాల శ్రీనివాస్, గంగవరం గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి వి. బాలకృష్ణ, అర్చకులు, ద్రాక్షారామ పోలీస్ శాఖ సిబ్బంది, దేవస్థాన సిబ్బంది, సేవా సిబ్బంది, భక్తులతో పాటు ముప్పనపల్లి గణేష్, పెంకే సాంబశివ, ఆళ్ల బుజ్జి, దవులూరి రామకృష్ణ, అల్లం రామకృష్ణ, నవీన్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ధర్మవరంలో పీవీసీ పైపుల తయారీ యూనిట్‌కు ముదునూరి మురళీకృష్ణం రాజు శుభారంభం





**ప్రత్తిపాడు, పెన్ పవర్, నవంబర్ 27 :**ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో పాండురంగ పీవీసీ పైపుల తయారీ ఇండస్ట్రీని నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు, వైసీపీ నేత ముదునూరి మురళీ కృష్ణం రాజు ప్రారంభించారు. జాతీయ రహదారి సమీపంలో దాట్ల రంగరాజు స్థాపించిన ఈ కొత్త యూనిట్ ప్రారంభోత్సవానికి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, భీమవరం ఎంపిపి పేరిచర్ల నరసింహరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చిన్న తరహా పరిశ్రమలను ప్రారంభించడం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రాంతీయ అభివృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు. ఆధునిక సాంకేతికతతో పివిసి పైపుల తయారీ చేస్తోన్న పాండురంగ యూనిట్ మంచి వృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దెందుకూరి రామకృష్ణ రాజు, దాట్ల వంశీ రాజు, దాట్ల రోహిత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చుకల పరిరక్షణకు ధాన్యపు కుంచెలు

## ప్రతి విద్యార్థిని భాగస్వామ్యం చేయాలన్న హరిత వికాస్ ఫౌండేషన్




**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 27:** జిల్లాలోని ప్రతి విద్యార్థికి స్వయంగా ధాన్యం కుంచె తయారీ నేర్పించి పిచ్చుకల పరిరక్షణ ఉద్యమంలో వారిని భాగస్వాములను చేయాలని కోరుతూ, తునికి చెందిన హరిత వికాస్ ఫౌండేషన్ ఫౌండర్, విశ్రాంత హిందీ ఉపాధ్యాయులు పి. దాలినాయుడు గురువారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.పిచ్చుకల సంరక్షణకు హరిత వికాస్ ఫౌండేషన్ చేపట్టిన కార్యక్రమాల వివరాలను ఈ సందర్భంగా కలెక్టర్‌కు ఆయన వివరించారు.పర్యావరణం, జీవ వైవిధ్యం పట్ల చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో మంచి అవగాహన పెంపొందించడం ద్వారా బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దవచ్చని తెలిపారు. జీవ వైవిధ్యానికి, రైతులకు పిచ్చుకలు మరియు ఇతర పక్షులు అందించే ప్రయోజనాలను వివరించిన దాలినాయుడు మాష్టారు, పంటలకు హాని చేసే అనేక పురుగులను పక్షులు తినడం ద్వారా రైతులు పెద్ద మట్టుకు లాభపడుతారని చెప్పారు. పక్షులు విసర్జించిన విత్తనాల వల్ల కోట్లాది మొక్కలు సహజంగా పెరుగుతాయని పేర్కొన్నారు.వరికుంచెలు తయారీ ద్వారా గ్రామీణ మహిళలకు ఉపాధిలభిస్తుందని, ఒక ఎకరం పొలంలో ఏడాదికి ధాన్యం కుంచెలు తయారు చేసి అమ్మితే లక్ష రూపాయలకుపైగా ఆదాయం వస్తుందని చెప్పారు. ఉపాధి లేని కాలంలో మహిళలు నెలకి రూ. 10,000 నుండి రూ. 15,000 వరకు సంపాదించుకోవచ్చు అన్నారు. నిరుద్యోగ యువతకు కూడా ఈ ప్రాజెక్టు ద్వారా అవకాశాలు లభిస్తాయని వివరించారు.

రాబోయే మార్చి 20 ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ధాన్యం కుంచెలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ,హరిత వికాస్ ఫౌండేషన్ స్థాపకుడు పోలుపర్తి దాలినాయుడు మాష్టారు కలెక్టర్ షణ్మోహన్ కి వినతిపత్రం అందజేశారు.

## వేదిరేశ్వరం జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు





**కొత్తపేట, పెన్ పవర్, నవంబరు27:**వేదిరేశ్వరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి. మురళీకృష్ణ మాట్లాడుతూ 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదించబడిందని,అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు,సౌకర్యాలు కల్పించేలా రాజ్యాంగ రూపకల్పన చేసిన మహానుభావుడని తెలిపారు. సైన్స్ ఉపాధ్యాయులు సర్వా రాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా భారత ప్రజలందరికీ రాజ్యాంగ హక్కులు కల్పించారని,ఆ విలువలను కాపాడుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని పేర్కొన్నారు. స్కూల్ చైర్మన్ బడుగు సుబ్బాయమ్మ మాట్లాడుతూ మహిళా విద్యాభివృద్ధికి అంబేద్కర్ అమూల్యమైన సేవలు చేసారని, ఆర్టికల్ 14, 15, 16, 39%జ%, 42 వంటి రాజ్యాంగ అంశాల్లో మహిళా హక్కులకు ప్రత్యేక స్థానం కల్పించారని వివరించారు. విద్యార్థులు హృదయాకారంలో కూర్చోవడం ఎంతో ఆకర్షణీయంగా ఉందని,నేటి బాలికలు రేపటి సమాజ నిర్మాణకర్తలని చెప్పారు. తదుపరి ఫస్ట్ అసిస్టెంట్ ఎస్. రాంప్రసాద్ రాజ్యాంగ పీఠికను చదివి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కె. ఈశ్వర్ రెడ్డి, పి. ఇ. టి వై. ప్రసాద్, విశ్వనాథం, సాయి, సీతామహాలక్ష్మి, సుజిత, ప్రసన్న కుమారి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## సంధిపూడిలో కాపు కల్యాణ మండపం పనులకు భూమిపూజ



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 27:**మండలంలోని సంధిపూడి గ్రామంలో శ్రీకృష్ణదేవరాయ కాపు కల్యాణ మండపం నిర్మాణానికి గురువారం కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు,గ్రామస్తులు సహకారంతో మండపం నిర్మాణం పూర్తి చేసి నిరుపేదలు కల్యాణం చేసుకునేందుకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు, డిసి చైర్మన్ మెర్ల గోపాలస్వామి,గ్రామ టిడిపి అధ్యక్షుడు సూరపురెడ్డి పట్టాభి రామయ్య, ప్రముఖ వ్యాపారవేత్త వట్టికూటి సతీష్, పినపళ్ళ సర్పంచ్ సంగిత సుభాష్,సోసైటి అధ్యక్షులు వంటిపల్లి సతీష్,నల్లా వెంకన్న, కొత్తపల్లి నగేష్,ఈదల నల్లబాబు, వైట్ల గంగరాజు,ఈదల రాంబాబు, మానేనల్లి శ్రీనివాస్, రామానుజుల శేషగిరిరావు, ముప్పరి వెర్రియ్య, వాసా కాశీ,పామర్తి ఆంజనేయులు, అంగర ఏసు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ, అంగన్వాడీ సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఫక్రుద్దీన్ పాలెంలో 'రైతన్న-మీకోసం' కార్యక్రమం: పంచసూత్రాలతో సాగు చేయాలని రైతులకు సూచనలు





**కాకినాడ, పెన్ పవర్ నవంబర్ 27:**జిల్లాలో జరుగుతున్న రైతన్న – మీకోసం కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు పిఠాపురం మండలం ఫక్రుద్దీన్ పాలెం గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. విజయకుమార్ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయానికి ఇస్తున్న ప్రాముఖ్యతను వివరించి, ముఖ్యమంత్రి లేఖను రైతులకు అందజేశారు.రైతులు పంచసూత్రాలను అమలు చేస్తూ సాగులో ముందుకు సాగాలని జేడీ విజయ్ కుమార్ సూచించారు. నీటి భద్రత, మార్కెట్ గిరాకీ ఆధారంగా పంటల ఎంపిక, వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత వినియోగం, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల ప్రాధాన్యం, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు వంటి అంశాలను ఆయన స్పష్టంగా వివరించారు. వ్యవసాయం లాభసాటిగా మారేందుకు ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫక్రుద్దీన్ పాలెం గ్రామ పంచాయతి అధ్యక్షుడు శేఖర్, పిఠాపురం ఏడీ స్వాతి, మండల వ్యవసాయ అధికారి గంగాధర్, గ్రామ వ్యవసాయ సహాయకురాలు భాగ్యరేఖ, రైతులు పాల్గొన్నారు.

## 1962 మొబైల్ వెటర్నరీ సేవలు ఎంతో కీలకం

**ప్రభుత్వ ఐదు సూత్రాలు ప్రతి రైతు తెలుసుకోవాలని అదనపు డైరెక్టర్ డా. రాజని కుమారి**



**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 27:** రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదు సూత్రాలు ప్రతి రైతు తెలిసి సద్వినియోగం చేసుకోవాలని అదనపు డైరెక్టర్ (హెల్త్) డా. ఎన్. రాజని కుమారి పిలుపునిచ్చారు. గురువారం ఆమె జాయింట్ డైరెక్టర్ డా. కృష్ణమూర్తి, డెప్యూటీ డైరెక్టర్ డా. అంబేద్కర్లతో కలిసి కాకినాడ అర్బన్ 1962 మొబైల్ వెటర్నరీ అంబ్యులేటరీ యూనిట్ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ రాష్ట్ర స్థూల విలువ జోడింపులో కీలక పాత్ర పోషిస్తుందని, పాలు, గుడ్లు, మాంసం ఉత్పత్తి పెంపుతో పాడి రైతులకు అభివృద్ధి దిశగా కొత్త అవకాశాలు లభిస్తాయని తెలిపారు. పశువుల ఆరోగ్య రక్షణలో 1962 మొబైల్ వెటర్నరీ సేవలు ఎంతో ముఖ్యమని, ఇవి రైతులకు సమయానుకూలంగా సేవలు అందిస్తూ ఆధారంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. పశువైద్య సేవలను సమర్థ వంతంగా అందిస్తున్న 1962 అంబులెన్స్ బృందాన్ని అధికారులు అభినందించారు. ఈ సందర్శనలో భాగంగా డా. బాల సువర్ణ, పారావెట్ బాలయోగి, పైలట్ శ్రీను (కాకినాడ అర్బన్)లను వారి అంకితభావ సేవలకు గాను సన్మానించారు.

# విస్తృతంగా రైతన్న మీకోసం సర్వే






**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 27:**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం మండలంలో విస్తృతంగా కూటమి నాయకుల ఆధ్వర్యంలో జరుగుచున్నవి. ఈ రామవరం గ్రామంలో కూటమి నాయకులు ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, అధ్యక్షతన రైతన్నా.... మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆమె మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాలు రైతును రాజు చేసే విధంగా ఐదు విధానాలు కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలపడం జరిగింది. రైతన్నలందరికీ అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ వంటి పథకాలు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు వ్యవసాయ రంగాన్ని ఆర్థిక పరంగా ముందుకు తీసుకొని రావాలని అవగాహన కల్పించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం పట్ల ఎక్కువ మక్కువ చూపుతున్నారని ప్రకృతి వ్యవసాయంపై ప్రజలందరూ అవగాహన చేసుకుని తక్కువ పెట్టుబడి తో ఎక్కువ రాబడినీ సంపాదించుకోవాలని ప్రకృతి శాఖ అధికారులను రైతుల వద్దకు వెళ్లి డెమో ద్వారా వారికి వివరించమని చెప్పడం జరిగింది. అలాగే రైతు వ్యవసాయానికి అవసరమయ్యే (పనిముట్లు )పరికరాలను అధికారుల ద్వారా రాయించుకోమని చెప్పడం జరిగింది. మోహనాపురం పంచాయతీ పరిధిలో నూగుమామిడి గ్రామంలో టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు పల్లాల వెంకట్ రెడ్డి మాజీ జెడ్పిటిసి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు . అలాగే మొల్లేరు పంచాయతీలో సొసైటీ పిఎసిఎస్ అధ్యక్షుడు పాము అర్జున ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ సిబ్బంది కూటమి నాయకులు రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి రైతన్న మీకోసం కార్యక్రమం విశిష్టతను వివరించారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామలక్ష్మి , కూటమి నాయకులు మాజీ సర్పంచ్ నర్సి సూరమ్మ ,బూత్ కన్వీనర్ ముర్రం చిన్న నరసన్న దొర, గ్రామ కమిటీ రేవుల అబ్బాయి రెడ్డి , వీఆర్వో కుంజం వెంకటేశ్వర్లు, హార్టికల్చర్, అగ్రికల్చర్, కళ్యాణ్ నాయుడు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సరస్వతి, వెటర్నరీ అసిస్టెంట్ సూర్యకుమారి, ఏఎన్ఎం సరోజినీ హెల్త్ అసిస్టెంట్, హెల్త్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ బాలరాజు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నెరం సీతయ్య వారి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## అమరావతి పాఠశాల శాసనసభలో మెరిసిన యాళ్ల సహర్ష



కాజులూరు పాఠశాల విద్యార్థినికి ఘన సత్కారం

**కాజులూరు, పెన్ పవర్, నవంబర్ 27:**రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నవంబర్ 26న అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పాఠశాల శాసనసభలో పాల్గొని కాజులూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని యాళ్ల సహర్ష పాఠశాల గౌరవాన్ని పెంచినట్లు ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణుమూర్తి తెలిపారు.సహపాఠ్య కార్యక్రమాల్లో ప్రతిభ, విద్యా ప్రగతి ఆధారంగా ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఒక్క విద్యార్థిని ఎంపిక చేసి అమరావతిలో శాసనసభ అనుభవాన్ని కల్పిస్తూ విద్యార్థుల్లో రాజ్యాంగంపై అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో రామచంద్రపురం నియోజకవర్గాన్ని ప్రాతినిధ్యం వహిస్తూ సహర్ష ఎమ్ఎల్ఏ పాత్ర పోషించటం గ్రామానికి, పాఠశాలకు గర్వకారణమని తెలిపారు.ఈ సందర్భంగా అమరావతిలో పాఠశాల శాసనసభలో పాల్గొన్న సహర్షను పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పెంటపాటి పద్దరాజు, మండల విద్యా శాఖాధికారులు ఎస్. డేవిడ్, పి. జాన్, ఫస్ట్ అసిస్టెంట్ చింతా నారాయణమూర్తి, విద్యాదాత అన్యం శ్రీరామ్, గైడ్ టీచర్ గుత్తుల విజయలక్ష్మి, స్టాఫ్ సెక్రటరీ కె. హరినాథ్, టీచర్స్ బాషా, కె. సత్యప్రసాద్, లక్ష్మీ కామేశ్వరీ, బుజ్జిబాబు, సుబ్రహ్మణ్యం తదితరులు జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు.

## తూర్పు గోదావరిలో కొత్తగా 217 పోలింగ్ కేంద్రాల ప్రతిపాదన



* కలెక్టర్ కీర్తి చేకూరి
* 2026 ఎస్ ఐ ఆర్ తయారీపై చీఫ్ ఎలక్టోరల్ అధికారి వివేక్ యాదవ్ సమీక్ష

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ నవంబర్ 27:** 2026 ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ సన్నాహక కార్యక్రమాలను సమీక్షించేందుకు చీఫ్ ఎలక్టోరల్ అధికారి వివేక్ యాదవ్ గురువారం అమరావతి నుంచి ఏపీ ఎస్ వాన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, డి.ఆర్వో టి. సీతారామ మూర్తి తదితరులు కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ఈ సమావేశంలో బి ఎల్ ఓ, ఈ ఆర్ ఓ, ఏ ఈ ఆర్ ఓ, ల శిక్షణ, ఓటర్ల మ్యాపింగ్ పురోగతి, బి ఎల్ ఓ, ఐ డి కార్డుల పంపిణీ, పెండింగ్ ఫారమ్‌లు, కాల్ బుకింగ్ స్థితి, ఈ ఆర్ ఓ, మార్పు ప్రతిపాదనలు, పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ అంశాలను చీఫ్ ఎలక్టోరల్ అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ , ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు అనుసరించి నవంబర్ 26న ఈ ఆర్ ఓ, ఏ ఈ ఆర్ ఓ, ల ఎలక్షన్ సిబ్బందికి ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ 2026 పై శిక్షణ నిర్వహించామ న్నారు. జిల్లాలోని మొత్తం 16,23,741 ఓటర్లలో 4,19,204 మంది ఓటర్లు బి ఎల్ ఓ యాప్ ద్వారా మ్యాప్ చేశామన్నారు. కొత్తగా 12,696 వివరాలు బి ఎల్ ఓ లు నమోదు చేశారని వెల్లడించారు. బి ఎల్ ఓ, ఐ డి కార్డులు నవంబర్ 25న పంపిణీ చేశామన్నారు. నవంబర్ 1 నుండి 26 వరకు స్వీకరించిన 1,30,718 ఫారమ్‌లలో ఎక్కువశాతం 7 రోజుల లోపే ప్రాసెస్ అవుతున్నాయని, కాల్ బుకింగ్ పెండెన్సీ జిల్లాలో ఏమీ పెండింగ్ లో లేవని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లాలోని నియోజకవర్గాల వారీగా ప్రస్తుతం ఉన్న 1,581 పోలింగ్ కేంద్రాలకు అదనంగా 217 కలిపి మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 1,798గా ఉన్నాయన్నారు. వీటిలో అనపర్తిలో 228 నుండి 248కు, రాజానగరం లో 216 నుండి 238కు, రాజమహేంద్రవరం నగరంలో 241 నుండి 263కు, రాజమహేంద్రవరం గ్రామీణంలో 267 నుండి 309కు, కొవ్వూరు %ాజ% లో 176 నుండి 212కు, నిడదవోలులో 205 నుండి 248కు, గోపాలపురం %ాజ% లో 248 నుండి 280కు పెరగనున్నట్టు తెలిపారు. 7 నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వహణను సమర్థవంతంగా చేయడానికి బి ఎల్ ఓ నియామకానికి సంబంధిత వివరాలు ఈ ఆర్ ఓ ల ద్వారా సమర్పించనున్నట్లు తెలిపారు. ఎపిక్ కార్డుల పంపిణీపై జిల్లాకు అందిన 14,123 కార్డుల్లో 12,762 కార్డులు పోస్టల్ ద్వారా పంపిణీ పూర్తయిం దన్నారు. బి ఎల్ ఓ ద్వారా పంపిణీ చేయాల్సిన 287 కార్డులు కూడా ఇన్చామని కలెక్టర్ తెలిపారు. చీఫ్ ఎలక్టోరల్ అధికారి సూచించిన మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమం దశలవారీగా అమలవుతోందని, పరిశీలన, రివిజన్ ప్రక్రియ పూర్తయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నామని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.

## రైతన్నా మీ కోసం కార్యక్రమంలో

# ఎమ్మెల్యే బండారు.





**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 27:**సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని, అన్నదాతలు ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. రైతులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే రెండు విడతల అన్నదాత సుఖీభవ నిధులు పీఎం కిసాన్ నిధులతో కలిపి కర్షకుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. గురువారం ఆలమూరు మండలం సంధిపూడిలో మండల వ్యవసాయ అధికారిని బి మీనా అధ్వర్యంలో జరిగిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి రైతన్నా మీకోసం కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వం అన్నదాతలకు అందిస్తున్న పెట్టుబడి సాయంతో పాటు వివిధ పథకాల గురించి వారికి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నదాతలకు అండగా నిలిచేందుకు రైతన్నా మీకోసం పేరుతో ప్రభుత్వం చైతన్యవంతమైన కార్యక్రమాన్ని రూపొందించిందన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్,ప్రభుత్వం నుంచి మద్దతు అనే పంచ సూత్రాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు.రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ- పి. యం. కిసాన్ పథకం కింద రెండు విడతల్లో ఒక్కొక్కరికి రూ.14 వేల వంతున అందజేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ.13,500 మాత్రమే ఇచ్చి మాట తప్పిందన్నారు. అందరూ వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు. మహిళా రైతులకు 35శాతం సబ్సిడీ తో పాటు అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. పరిశ్రమల ఏర్పాటుపై అవగాహన కోసం రావులపాలెం లో ఒక ఆఫీసు తెరుస్తామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం మీద దృష్టి పెట్టాలన్నారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి రైతులకు అన్నివిధాలా ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు. డ్రోన్లు తదితర ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహనతో ముందుకు వెళ్లాలని సూచించారు. పురుగుమందులు, ఎరువుల వాడకాన్ని తగ్గించాలన్నారు. క్యాన్సర్, దీర్ఘకాలిక రోగాలు పెరగడానికి కారణం రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగమేనని తెలిపారు. రైతులంతా ప్రకృతి సేద్యంపై దృష్టి పెడితే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## కాకినాడలో బాల్య వివాహ నిర్మూలనకు క్యాండిల్ లైట్ ర్యాలీ - అవగాహనకు పిలుపునిచ్చిన అధికారులు






**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 27:**బాల్య వివాహాలను నిర్మూలించేం దుకు అవగాహన కల్పించే లక్ష్యంతో బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమాన్ని మహిళా భివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ ట్రస్ట్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సంయుక్తంగా కాకినాడ జిల్లా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కార్యాలయం వద్ద నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా క్యాండిల్ లైట్ ర్యాలీతో పాటు బాల్య వివాహ నిరోధ ప్రతిజ్ఞ చేపట్టారు.కార్యక్ర మంలో ఐసిడిఎస్ నోడల్ ఆఫీసర్ జెస్సీ ఫ్లోరెన్స్, సిడిపిఓ జ్యోతి, చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ బి. కుమారి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కేస్ వర్కర్ ఎన్. లక్ష్మి, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.నోడల్ ఆఫీసర్ జెస్సీ ఫ్లోరెన్స్ మాట్లాడుతూ, 2024 నవంబర్ 27 నుండి దేశవ్యాప్తంగా బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమం ప్రారంభించ బడిందని, బాల్య వివాహ నిరోధ చట్టం 2006 ప్రకారం ఇది ఒక సాంఘిక దురాచారం మరియు శిక్షార్హ నేరమని గుర్తుచేశారు.బాల్య వివాహాలు బాలికల విద్య, ఆరోగ్యం, రక్షణ, అభివృద్ధి మరియు భవిష్యత్ అవకాశాలకు తీవ్ర ఆటంకమని వివరించారు. ఎక్కడైనా బాల్య వివాహం జరిగే సూచనలున్నా వెంటనే పంచాయతీ అధికారులకు లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు సమాచారమివ్వాలని సూచించారు.తదుపరి చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ బి. కుమారి మాట్లాడుతూ, 2025 నవంబర్ 27 నుండి 2026 మార్చ్ 8 వరకు 100 రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. బాల్య వివాహాలను ప్రోత్సహించినా, సహక రించినా లేదా 18 సంవత్సరాలు నిండని అమ్మాయిని, 21 సంవత్సరాలు నిండని అబ్బాయిని వివాహం చేసినా బాల్య వివాహ నిరోధ చట్టం 2006 లేదా పోక్సో చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ సాధనకు ప్రతి పౌరుడు సహకరించాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఈరోజు క్యాండిల్ లైట్ ర్యాలీలు మరియు బాల్య వివాహాలకు వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే 1098కు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## యాదవోలు పరిసం

## ˘ప్రాంతాల్లోగృహాల కొరకుస్థలాలు పరిశీలన

* టిడిపిపార్టీమండలఅధ్యక్షులు బొర్రానరేష్,కుమార్,
* మండలసంబందిత అధికారులు వి.ఆర్.పురం గ్రామస్తులు
* మండల వివిధ పత్రికలు పాత్రికేయులు






**వి.ఆర్.పురం పెన్.పవర్.నవంబర్.27:**పోలవరంప్రాజెక్టు కారణంగాసర్వంకోల్పోతున్న నిర్వాసితులకు యాదవోలు పరిసరప్రాంతాల్లోగురువారం సంబందితఅధికారులునిర్వాసితులు గృహాలకు సంబంధించినభూములను పరిశీలించారు.యాదవోలు ఉన్న భూములు త్రాగునీరుకు,గృహాలకుఅనుకూలంగా లేవని,ఈ స్థలాలు చూడటానికి వచ్చిన వి.ఆర్.పురం గ్రామస్తులు సంబందిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం యాదవోలు గ్రామంలో పునరావాసం పథకంలో నివాసం కోసంవెళ్లిన వి.ఆర్.పురం గ్రామస్తులు అక్కడ పరిస్థితి గురించి,వి.ఆర్.పురం టిడిపిమండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,మాట్లాడుతూ ఇక్కడ పునరావాసం అంటే స్థానిక పరిస్థితులు జీవించాడానికి అనుకూలంగా లేవని.. పునరావాసంలో పురోగతి లేకపోతే ఎలా జీవిస్తామని ఆయన ప్రశ్నించారు.త్రాగునీరుకోసం చాలా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి,కనబడుతుందని,ఆరువందల అడుగులలోపడిన నీరు స్నానం చేయాలంటే రాత్రి నీళ్లు పట్టుకొని ఉదయం స్నానం చేయాలి.ఉదయం చేయాలంటే రాత్రి నీళ్లు పట్టాలి.ఇదే పరిస్థితి అని ఆలోచన చేస్తున్నారా?ఆ నీరు అంత వేడిగాబయటకు వస్తున్నాయి.అక్కడ పనికి వచ్చిన వారిని ఆ నీళ్లు తాగవచ్చా అని అడిగితే స్నాననికే పనికి రాని నీళ్లు తాగుతారా?అంటూజవాబు ఇచ్చారు.ఇక్కడ ఎకరం పొలం కౌలుకు తీసుకోవాలంటే 60వేలనుండి 80వేల వరకు ఉందని ఇక్కడే వ్యవసాయం చేస్తున్న రైతులతో ఇక్కడ పరిస్థితి గురించి ముచ్చటించారు.నాతోపాటు వచ్చిన మా గ్రామ సోదరులకు తెలిసిందని,వివరించారు. ఇక్కడి స్థలం పరిశీలనకు వచ్చిన ఏ ఒక్కరికి కూడ స్థానిక పరిస్థితులు నచ్చలేదు.ఏ చోటకు వెళ్లినకొందరి నచ్చి ఇంకొందరికి నచ్చదు.కానీ ఇక్కడ ఎవరికీ నచ్చలేదు. అక్కడి ఆర్.డి.ఓ.రాణి సుస్మిత నిర్వాసితులకు ఎందుకు నచ్చలేదు.మీకు ఇక్కడ ఏ ఇబ్బందులు కనిపిస్తున్నాయి. అని ప్రశ్నించగా ఇక్కడ జీవించడానికి జీవనధారం లేదని నీరుతాగడానికి కాదు చూడడానికి కూడా బాగాలేదని, ఇక్కడ భూములు కౌవులకు దొరికే పరిస్థితిలో లేవని. పోలవరం ప్రాజెక్టు గురించి త్యాగాలు చేస్తున్న మా కుటుంబాలకు ఇలాంటి చోట నివాసం ఇస్తే మాపిల్లలకు అన్యాయం చేసిన,వారముఅవుతామని,మాకు ఇక్కడ పునరావాసంవద్దని,నిర్వాసితులుఅందరూ ముక్త కంఠం తోసంబంధితఅధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవోలు.ఏం.ఆర్.ఓ. శ్రీనివాస్.వి.ఆర్.ఓ.శేషు.ఎం.ఆర్.ఓ.సరస్వతి,వి.ఆర్.ఓ.గంగాభవాని,స్థానిక నాయకులు గూటలా శ్రీనివాసు,కడుపు వెంకటరమణ, సర్పరాజ్,కడుపు రమేష్,స్థానిక పాత్రికేయులు ముత్యాలరావు (ఆంధ్రజ్యోతి) సత్తి బాబు (ప్రజాభూమి) ప్రజాపవర్ (యడ్ల రాజు )ధన్నాన రామారావు (ఆంధ్రపత్రిక)తదితరులుపాల్గొన్నారు

# జగనన్న ప్రభల తీర్థానికి గుర్తింపు

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

ఆంధ్రప్రదేశ్‌లో జరిగే జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు సమ్మతి తెలిపారని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మొసలపల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాల్లో.. జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని నిర్వహిస్తారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ ఉత్సవానికి రాష్ట్ర పండుగగా ప్రకటిస్తే.. కోనసీమ ప్రాంత ఆధ్యాత్మిక, పర్యాటక అభివృద్ధికి దోహదపడుతుంది.ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగలలో జగ్గన్నతోట ప్రభల తీర్థానికి ప్రత్యేక స్థానం ఉంది. వందల ఏళ్లుగా తెలుగు సంస్కృతికి చిహ్నంగా ఈ పండుగ నిలుస్తోంది. అయితే జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సీఎం చంద్రబాబు సమ్మతించారని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ మేరకు మలికిపురం గ్రామానికి వచ్చిన ఆయనకు స్థానికులు వినతిపత్రం అందించారు.స్థానికుల వినతిపై స్పందించిన మంత్రి దుర్గేష్.. లక్షల మంది భక్తుల కోలాహలం మధ్య ప్రతి సంవత్సరం వైభవంగా నిర్వహించే ఈ ప్రభల తీర్థానికి 450 సంవత్సరాల ఘనచరిత్ర ఉందని గుర్తుచేశారు. ఈ విషయంపై ఇప్పటికే ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో పాటు సృజనాత్మక, సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ పొడపాటి తేజస్వి దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. దీనికి సీఎం చంద్రబాబు కూడా సమ్మతి తెలిపారన్నారు.డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మొసలపల్లి గ్రామంలో ఏటా సంక్రాంతి పర్వదినాల్లో.. జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని నిర్వహిస్తారు. పంట కాలువల సవ్వడి నడుమ సంక్రాంతి కనుమ రోజున ఈ ఉత్సవం జరుగుతుంది. దాదాపు 450 ఏళ్లు చరిత్ర కలిగిన ఈ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించాలని ప్రజలు ఎప్పటినుంచో ఆకాంక్షిస్తున్నారు. దేశం మొత్తంలో.. ఏకాదశరుద్రులు ఒకేచోట కొలువుతీరేది జగ్గన్నతోట ప్రభల ఉత్సవంలోనే. రాష్ట్రంలో అత్యంత ఎత్తయిన ప్రభలు అంబాజీపేట మండలంలోనే తయారు చేస్తారు.ఈ జగ్గన్నతోట ప్రభల ఉత్సవం విశిష్టత గురించి గంగలకుర్రు అగ్రహారానికి చెందిన శివకేశవ యూత్ సభ్యులు రాసిన లేఖల ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ తెలుసుకున్నారు. అనంతరం ప్రధాని 2020లో తన సందేశాన్ని పంపించారు. 2023లో ఢిల్లీలో నిర్వహించిన గణతంత్ర వేడుకలో జగ్గన్నతోట ప్రభల తీర్థం శకటాన్ని ప్రదర్శించారు. ఈ ప్రభల గురించి ప్రధాని మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించడం విశేషం. ఈ ఏడాది పర్యాటకశాఖ ఈవెంట్స్-ఫెస్టివల్ వెబ్‌సైట్‌లో ఈ ఉత్సవం చోటు దక్కించుకోవడం గమనార్హం. అంతేకాకుండా పదోతరగతి తెలుగు పాఠ్యపుస్తకంలో.. జగ్గన్నతోట ప్రభల తీర్థం ప్రాధాన్యత, ప్రాచుర్యాన్ని వివరించారు.జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్రపండుగగా గుర్తిస్తే.. కోనసీమ ప్రాంతం ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. దేశవ్యాప్తంగా విశిష్ట గుర్తింపు దక్కుతుంది. పర్యాటకులు కూడా ఎక్కువ సంఖ్యలో రావడానికి ఆస్కారం ఏర్పడుతుంది. ఇక రాష్ట్ర పండుగగా గుర్తిస్తే.. ఈ ఉత్సవం మరింత వైభవంగా జరపడానికి.. ఉత్సవానికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తారు. అంతేకాకుండా పదకొండు గ్రామాల్లో కొలువుదీరిన ఏకాదశ రుద్రుల ఆలయాలు మరింత అభివృద్ధి చెందుతాయి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు.. ఆలయాల వద్ద ప్రధానంగా తాగునీరు, వైద్యశిబిరాలు, పారిశుద్ధ్యం వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయొచ్చు.

# తుపాన్‌గా బలపడిన సెన్యార్ తీవ్రవాయుగుండం..

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

నైరుతి బంగాళాఖాతం, దక్షిణ శ్రీలంక, హిందూ మహాసముద్రం మీదుగా అల్పపీడనం కొనసాగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.ఇది రాబోయే 12 గంటల్లో ఉత్తర- వాయువ్య దిశగా కదులుతూ తీవ్రఅల్పపీడనంగా మారే అవకాశం ఉందంది. ఆ తదుపరి 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వివరించింది. మలక్కా జలసంధి ప్రాంతంలో సెన్యార్ తుపాన్ గా బలపడిన తీవ్రవాయుగుండం. ఈ తుపానుకు 'సెన్యార్'గా నామకరణం చేశారు. 24 గంటల తర్వాత క్రమంగా బలహీనపడే అవకాశం ఉంది. విశాఖపట్నం, కొనసీమ, ఉత్తర తమిళనాడు ప్రాంతాల్లో 5 నుంచి 10 సెం.మీ. వర్షపాతం నమోదు కావొచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. తమిళనాడులో పలు జిల్లాలకు అలర్ట్ ప్రకటించారు. మలక్కా జలసంధి ప్రాంతాల్లో తీవ్రవాయుగుండం కొనసాగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ ఈరోజు తుపానుగా బలపడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ మరింత బలపడే అవకాశం ఉందని వెల్లడించింది. గురువారం నుంచి మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని హెచ్చరించింది.అల్పపీడనం, తుపాను ప్రభావంతో శనివారం నుంచి మంగళవారం వరకు (నవంబర్ 29 నుంచి డిసెంబర్ 2) కోస్తాంధ్ర, రాయలసీమలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వరి కోతలు జోరుగా సాగుతున్న క్రమంలో వెంటనే కుప్పలు వేసుకోవాలని విపత్తుల నిర్వహణ శాఖ సూచించింది. పండిన ధాన్యాన్ని తడవకుండా భద్రపరచుకోవాలని, తడిసిన గింజలు మొలకెత్తకుండా, నాణ్యత కోల్పోకుండా జాగ్రత్త పడాలి సూచించింది. రంగుమారకుండా ఉండేందుకు పూర్తిగా పట్టాలతో కప్పి ఉంచాలని అన్నదాతలకు సూచించింది.

# పార్లమెంటుకు అమరావతి బిల్లు...

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

అమ రావతి రైతుల చిరకాల వాంఛ తీరనుంది. ఏపీ ప్రజల్లో ఉన్న అయోమయం తొలగనుంది. ఏపీకి అమరావతి శాశ్వత రాజధానిగా కేంద్రం గుర్తించనుంది. ఈ మేరకు డిసెంబర్ లో పార్లమెంటులో అమరావతి రాజధానిగా చట్టం చేయనున్నారు. చట్టబద్ధత కల్పించనున్నారు. గత అనుభవాల దృష్ట్యా భవిష్యత్తులో మరోసారి అటువంటి పరిస్థితులు తలెత్తకుండా చట్టబద్ధత కల్పించాలన్నది చాలా ఏళ్లుగా వినిపిస్తూ వస్తోంది. ఇప్పుడు ఏపీలో టిడిపి కూటమి ప్రభుత్వం ఉండడం.. ఆపై కేంద్రంలో కీలక భాగస్వామి కావడంతో అమరావతికి చట్టబద్ధత అనేది సులువు అవుతోంది. దేశంలో ఏ రాష్ట్ర రాజధాని కీ లేని అరుదైన గౌరవం, ఆపై ఏకంగా చట్ట 'భద్రత' దొరకనుంది.నవ్యాంధ్రప్రదేశ్ కు టిడిపి తొలి ప్రభుత్వం పగ్గాలు చేపట్టింది. అమరావతిని రాజధానిగా ఎంపిక చేసింది. అయితే అటు తరువాత వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ కారణాలతో మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. ఆ సమయంలో మంత్రి బొత్స లాంటి సీనియర్ నేత కూడా అమరావతికి కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయలేదని.. అందుకే అమరావతిని మారుస్తున్నట్లు ప్రకటన చేశారు. అప్పట్లో కేంద్ర ప్రభుత్వం సైతం ఈ విషయంలో కలుగజేసుకోలేదు. రాష్ట్రాల రాజధానుల ఏర్పాటు అనేది ఆయా రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలపై ఆధారపడి ఉంటుందని.. అందులో కలుగజేసుకోలేమని ప్రకటించింది. టిడిపి తో బిజెపికి ఉన్న విభేదాలతోనే అలా ప్రకటన చేసిందని అంతా భావించారు. అయితే చాలా సందర్భాల్లో అమరావతిని రాజధానిగా కేంద్రం గుర్తించిందన్న ప్రకటన వచ్చేది అప్పట్లో. అంతకుమించి స్వాంతన ఉండేది కాదు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతి రాజధాని నిర్మాణ పనులు పున ప్రారంభం అయ్యాయి. కానీ అమరావతి పై అనుమానపు ఛాయలు అలానే ఉండిపోయాయి. జగన్ లాంటి మరో నేత వచ్చి అమరావతి కాదని వేరే రాజధాని ప్రకటిస్తారన్న అనుమానాలు కూడా ఉండిపోయాయి ప్రజల్లో. అందుకే ప్రజల్లో ఉన్న అయోమయాన్ని పోగొట్టాలని సిఆర్డిఏ అధికారులు కేంద్రాన్ని ఆశ్రయించారు. అమరావతి రాజధాని కి చట్టబద్ధత కల్పిస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలని.. పార్లమెంటులో చర్చించి ఆమోదించాలని అటార్నీ జనరల్ వెంకటరమణను కోరారు. అయితే దేశంలో ఏ రాజధానికి కూడా గెజిట్ నోటిఫికేషన్ అనేది ఇవ్వలేదని.. అలా ప్రత్యేకంగా గుర్తించాల్సిన అవసరం లేదని.. అది రాష్ట్ర ప్రభుత్వ అభిమతంపై ఆధారపడి ఉంటుందని చెప్పుకొచ్చారు.ప్రస్తుతం ఎన్డీఏలో తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామి. అమరావతి విషయంలో చట్టబద్ధత కల్పించకపోతే వచ్చే ఇబ్బందులను కేంద్ర ప్రభుత్వం దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకెళ్లింది. ప్రజల్లో ఉన్న అయోమయం తొలగించడంతో పాటు భారీగా పెట్టుబడులు వస్తున్న దృష్ట్యా ఇన్వెస్టర్స్ లో నమ్మకం కోసమైనా అమరావతికి చట్టబద్ధత కల్పించాల్సిన అవసరం ఉందని ఏపీ నుంచి ప్రతిపాదనలు వెళ్లాయి. దీనిపై అటార్నీ జనరల్ సైతం సంతృప్తి వ్యక్తం చేస్తూ ఒక నోటు తయారు చేసి.. కేంద్ర క్యాబినెట్ కు పంపించారు. అక్కడ ఆమోదముద్ర వేసి న్యాయ శాఖకు వెళ్ళింది ఆ నోటు. అక్కడ కూడా అనేక రకాల అభ్యంతరాలు అధిగమించి ప్రస్తుతం హోం శాఖ పరిధిలో ఉంది. డిసెంబర్ లో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో అమరావతి బిల్లు చర్చకు రానుంది. తప్పనిసరిగా చట్టబద్ధత కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. నిజంగా ఇది అమరావతికి శుభపరిణామమే.

# టమోటా ధరలకు రెక్కలు

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666



టమోటా ధరలకు రెక్కలు వచ్చాయి. ఉన్న పళంగా బంగారం లాగానే ధరలు పెరుగుతున్నాయి. మదనపల్లి మార్కెట్ లో కిలో రూ. 63 టమోటా ధర తలుకుతుండగా గత పది రోజులుగా క్రమేణ పెరుగుతున్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లా లోని పడమటి మండలాల్లో ప్రధాన ఆదాయ పంటగా టమోటా సాగు చేస్తున్న రైతులు ధర ఉన్న దిగుబడి లేక దిగాలు చెందుతున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని మదనపల్లి,తంబళ్లపల్లి పుంగనూరు పలమనేరు నియోజకవర్గాల్లోనే దాదాపు 10 వేల హెక్టార్లలో టమోటా సాగు చేసిన రైతులు దిగుబడి కూడా ఆశాజనకంగానే ఉంటుందని భావించారు. సీజన్ ముగుస్తున్న సమయంలో మొంథా తుఫాను, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా దిగుబడి తగ్గింది. వర్షాల వల్ల చీడ పురుగులతో తెగుళ్ల బెడద రైతులకు ఇబ్బందిగా మారడంతో పాటు దిగుబడి కూడా తగ్గేందుకు కారణమైంది.వర్షాల కారణంగా తేమశాతం అధికం కావడం, టమోటా మచ్చలు ఏర్పడడంతో పాటు పొలాల్లోనే కుళ్ళిపోతున్న పరిస్థితి నెలకొంది. దీంతో దిగుబడిపై ప్రభావం పడటం వల్ల మదనపల్లి మార్కెట్ కు దిగుబడి తగ్గింది. గతేడాది ఇదే సమయంలో రోజు సగటున దాదాపు 700 మెట్రిక్ టన్నుల టమోటా మదనపల్లి మార్కెట్ కు రాగా ప్రస్తుతం 150 మెట్రిక్ టన్నులకు దిగుబడి పడిపోయింది. మదనపల్లి సరిహద్దున ఉండే కర్ణాటక ప్రాంతంలోని కోలారు, చింతామణి, ముల్బాగల్ ప్రాంతాల నుంచి కూడా ఆశించిన మేర మదనపల్లి మార్కెట్ కు టమోటా దిగుబడి కాకపోవడంతో ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి.తగ్గట్టుగా మదనపల్లి మార్కెట్ లో టమోటా అందుబాటులో లేకపోవడం, మరోవైపు టమోటా కొనుగోలుకు బయట నుంచి ట్రేడర్లు కూడా ఆసక్తి చూపుతున్నడంతో మదనపల్లి మార్కెట్లో టమోటా కు డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలోనే గత 10 రోజుల క్రితం రూ.10 పలికిన కిలో టమోటాధర ఇప్పుడు ఏకంగా రూ. 60 కు పైగానే ఉంటోంది. మోంథా తోపాటు వరుసతుఫానుల ప్రభావంతో కురుస్తున్న వర్షాలు కారణంగా టమోటా ధరలు పెరుగుతున్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. తగ్గిన దిగుబడి తో నిన్న మదనపల్లి మార్కెట్ కు వచ్చిన 140 మెట్రిక్ టన్నుల టమోటా రాగా మొదటి రకం కిలో టమోటా ధర రూ. 52 నుంచి రూ.63 వరకు పలుకగా రెండో రకం ధర రూ. 33 నుంచి 50 లు దాకా పలికింది. దీంతో ధరలు ఆశాజనకంగా ఉన్న దిగుబడి టమోటా సాగు చేసిన రైతులను పెరుగుతున్న ధరలు ఊరించని పరిస్థితి నెలకొంది.

# పదో తరగతి పరీక్షలకు వంద రోజుల ప్లాన్

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ఇంటర్మీడియట్ బోర్డు 'సంకల్ప్-2026' కార్యక్రమాన్ని చేపట్టింది. 50 రోజుల ప్రణాళికతో కూడిన షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు డైరెక్టర్ రంజిత్ బాషా విడుదల చేశారు. నవంబరు 24 నుంచి ఫిబ్రవరి 20 వరకు ఈ ప్రణాళిక అమలు చేయనున్నారు. సంకల్ప్ ప్రణాళిక ప్రకారం.. రోజూ ఉదయం 9.10 నుంచి 12.40 గంటల వరకు అన్ని సబ్జెక్టుల్లో బోధించని అంశాలను పూర్తి చేయాల్సి ఉంటుంది. మధ్యాహ్నం 1.20 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రివిజన్, ఇతర టెస్టులు విద్యార్థులకు నిర్వహించాలి. డిసెంబరు 15 నుంచి 20 వరకు ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఆ తర్వాత డిసెంబరు 22 నుంచి ఫిబ్రవరి 20 వరకు స్పెషల్ క్లాసులు ఉంటాయి. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జూనియర్ కాలేజీల్లో ఈ ప్రణాళికను అమలు చేయాలని ఇంటర్ బోర్డు సూచించింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2026 మార్చి 16 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు విద్యాశాఖ ఇటీవల షెడ్యూలు కూడా విడుదల చేసింది. షెడ్యూలు ప్రకారం పరీక్షలకు వంద రోజులు సమయం ఉంది. ఇప్పటికే పరీక్ష కేంద్రాల ఎంపిక, అక్కడ ఉన్న వసతులపై విద్యాశాఖాధికారులు పరిశీలన చేశారు. అవసరమైన చోట వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నారు. గత ఏడాది ఆశించిన ఫలితాలు రాకపోవడంతో ఈసారి ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళుతున్నారు. దీంతో విద్యాశాఖ అధికారులు గతంలో కన్నా ఈ ఏడాది నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రణాళికలు రూపొందించింది.ప్రతీరోజు తెల్లవారుజామున 4 గంటలకే నిద్రలేచి చదువుకోవాలి. ఏ సబ్జెక్టు అయినా రెండు లేదా మూడు భాగాలుగా విభజించుకోవాలి. పరీక్ష గడువు కాలాన్ని బట్టి కొంత సమయం రివిజన్‌కు కేటాయించి, మిగిలిన వాటిని పాఠ్యాంశాలు చదవడానికి కేటాయించాలి. రోజూ 20 నిమిషాల పాటు ధ్యానం చేయాలి. గత పబ్లిక్ పరీక్షల ప్రశ్నపత్రాలు చదివి సాధన చేయాలి. చదివిన ప్రశ్నలను చూడకుండా రాయాలి. వేగంగా రాసే విధానం అలవాటు చేసుకోవాలి. బిట్‌పేపరుపై నిర్లక్ష్యం వదిలి క్షుణ్ణంగా చదవాలి. సందేహాలుంటే ఉపాధ్యాయులతో చర్చిస్తూ అనుమానాలు నివృత్తి చేసుకోవాలి.. ఈ మేరకు కార్యచరణతో వంద రోజుల ప్రణాళికను అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని అధికారులు సూచించారు. అలాగే వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని పేర్కొన్నారు.

# చేతికొస్తున్నపంటలకు దక్కని మద్దతు ధరలు

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

ఆంధ్రప్రదేశ్‌లో రైతులు పంట చేతికి వచ్చిన ప్రతీ సారి ఇబ్బంది పడుతున్నారు. మొదట తోతాపురి మామిడి కాయలకు డిమాండ్ లేక ఆందోళన చెందారు. తర్వాత ఉల్లి పంట పరిస్థితి అదే. ఇప్పుడు అరటి పంటలకూ డిమాండ్ ఉండటం లేదు. గత ఆర్థిక సంవత్సరంలో తోతాపురి మామిడి రైతులు ధరలు పడిపోవడంతో రూ.1,000 కోట్ల నష్టం చవిచూశారు. సెప్టెంబర్‌లో ఉల్లి ధరలు పడిపోయి, కర్నూల్, కడప జిల్లాల్లో రైతులు పంటను పారబోశారు. ఇప్పుడు అరటి పంటలకూ అదే పరిస్థితి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో 18 ముఖ్య ఆహార పంటల్లో మామిడి, ఉల్లి, అరటి ప్రధానమైనవి. 2024-25లో మామిడి పంటలు అధిక ఉత్పత్తి ధర తగ్గుబాటు కారణంగా రైతులు భారీ నష్టం చవిచూశారు. ప్రభుత్వం కొంత సాయం చేసింది. సెప్టెంబర్‌లో ఉల్లి రైతులకు అదే సమస్య వచ్చింది.ఇప్పుడు అరటి రైతులు గగ్గోలు పెడుతున్నారు. డిమాండ్ , ఎగుమతులు తగ్గడం, లోకల్ మార్కెట్ స్థిరత్వం లేకపోవడం వల్ల ధర పడిపోయాయి. 2025లో ఆంధ్రలో హార్టికల్చర్ పంటలు 30 శాతం పెరిగింది. కానీ మద్దతు ధర విధానం సరిగ్గా లేకపోవడం వల్ల రైతులు లాభాలు పొందలేకపోతున్నారు. ఫలితంగా,

రైతుల ఆదాయం 40 శాతం తగ్గిందని చెబుతున్నారు. సెప్టెంబర్ 2025లో ధరల పతనంతో రూ.50,000/ హెక్టారుకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. - 24,000 మంది రైతులు ప్రయోజనం పొందారు. నవంబర్ 2025లో మార్కెట్ ధరలు మెరుగుపడ్డాయి. జూలై 2025లో కేంద్రం మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ఆమోదించి తోతాపురి రైతులకు రూ.1,490 క్వింటాల్ మద్దతు ధర నిర్ణయించింది. రాష్ట్రం రూ.4 కేజీ సబ్సిడీ మొత్తం రూ.260 కోట్లు ఇచ్చింది. అక్టోబర్ 2025లో రూ.172.84 కోట్లు 37,881 మంది రైతుల అకౌంట్లలో జమ చేశారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో రైతులు ప్రధానంగా ప్రయోజనం పొందారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రైతు పథకాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు

ప్రారంబించడం వంటి చర్యలు ప్రకటించింది. అరటి పంటలకు %మీరా% ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామనిప్రకటించారు. కానీ, ఇదంతా పేపర్ల మీదనే ఉన్నాయని రైతుల వరకూ వెళ్లడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం డిమాండ్ ఉన్న పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని చెబుతుంది. ఇన్‌పుట్ సబ్సిడీలు, కోల్డ్ స్టోరేజ్ సమస్యలు ఉండటంతో రైతులు మధ్యవర్తుల చేతిలో మోసపోతున్నారు. 2025లో హార్టికల్చర్ పంటలకు 1500 కోట్లు బడ్జెట్ కేటాయించినప్పటికీ, గ్రౌండ్ లెవల్‌లో అమలు జరగడం లేదు. పంటలు అనూహ్యంగా ఎక్కువగా పండటం వల్ల ఇతర చోట్ల డిమాండ్ తగ్గిపోవడం వల్ల సమస్యలు వస్తున్నాయి. ప్రభుత్వం ఎంత సాయం చేసినా రైతులు మాత్రం నష్టపోతూనే ఉన్నారు.

# టీడీపీలో పంచాయితీలు

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

తెలుగుదేశం పార్టీకి ఈసారి ఏంటో కానీ అధినాయకుడు ఒకవైపు లాగుతుంటే.. ఎమ్మెల్యేలు మరొక వైపు లాగుతున్నారు. ముఖ్యంగా ఈ టర్మ్ లో మాత్రం టీడీపీని దారుణంగా నష్టపరుస్తుంది ఖచ్చితంగా ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలే. ఎందుకంటే గతంలో ఇలాంటి పరిస్థితులు ఉండేవి కావు. తమ నియోజకవర్గంలో ఏదైనా సమస్యలున్నా అధినాయకత్వంతో చెప్పుకునే వారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. నాయకత్వం మాట పెడచెవిన పెట్టి తాము అనుకున్నది మీడియా ముందు చెప్పేస్తున్నారు. దీంతో టీడీపీకి భారీగా డ్యామేజీ అవుతుంది. తాజాగా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద రాజులు రెడ్డి కూడా అలాంటి కోవలోకి వెళ్లినట్లే కనిపిస్తుంది. అసలే రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తుందని వైసీపీ చేస్తున్న విమర్శలకు వరదరాజులు రెడ్డి వంత పాడినట్లుంది.. ప్రొద్దుటూరులో బంగారం వ్యాపారాలకు కొదవలేదు. బంగారం దుకాణాలు లెక్కకు మించి ఉన్నాయి. అయితే బంగారం వ్యాపారులను బెదరించి పోలీసులు ప్రయివేటు పంచాయతీలు చేస్తున్నారని సాక్షాత్తూ

ప్రొద్దుటూరు టీడీపీ ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి పోలీసులపై ఫైర్ అవ్వడం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశంగా మారింది. రాజకీయం కోసం బంగారం వ్యాపారులకు అండగా ఉండటంలో తప్పులేదు. కానీ అదే సమయంలో ప్రభుత్వంలో ఉన్న సమయంలో పోలీసులపై నెగిటివ్ కామెంట్స్ చేయడం ఇప్పుడు హాట్ హాట్ గా మారింది. బంగారు వ్యాపారి శ్రీనివాసులును అన్యాయంగా అరెస్ట్ చేశారని, ఏడు కోట్ల రూపాయల అప్పు వసూళ్లలో పోలీసులు ప్రమేయం ఉందని వరద రాజులు రెడ్డి చెప్పారు తమ విధులను మానేసి ప్రయివేటు పంచాయతీలు చేయడం, సివిల్స్ తగాదాల్లో తలదూర్చడమేంటని అధికార పార్టీ ఎమ్మెల్యేనే ప్రశ్నించడం ఇప్పుడు వైసీపీకి కలసి వచ్చింది. పోలీసుల వ్యవహార శైలిని టీడీపీ ఎమ్మెల్యేలే తప్పుపడుతున్నారంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ పెడుతున్నారు. ఇక వైసీపీ సంగతి పక్కన పెడితే అసలు అధికారంలో ఉన్నప్పుడు ఏదైనా జరిగితే అది ఉన్నతాధికారుల దృష్టికో, జిల్లా ఇన్ ఛార్జి మంత్రికో చెప్పి పరిష్కరించుకోవాలని, లేకుంటే హైకమాండ్ ను సంప్రదించాలని, అంతేకాని ఇలా మీడియా సమావేశాలు పెట్టి పోలీసుల తీరును విమర్శించడం కేవలం హోం మంత్రిత్వ శాఖకు మాత్రమే కాదు...చంద్రబాబు సర్కార్ పైన కూడా పడుతుందన్నది ఈ పెద్దాయనకు తెలియదా? అంటే తెలుసు. ఎందుకు తెలియదు. అయినా అన్నారంటే డోన్ కేర్ అన్నమాటేగా.

# దీప్తి శర్మకు జాక్ పాట్.. గంటలోనే నలుగురు స్టార్ ప్లేయర్స్‌ను కొనేసిన యూపీ వారియర్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉమెన్స్ ప్రీమియర్ లీగ్-2026 సీజన్ మెగా వేలం గురువారం (నవంబర్ 27) ఢిల్లీలో ప్రారంభమైంది. మెగా ఆక్షన్ కావడంతో స్టార్ ప్లేయర్స్ పై భారీ హైప్ నెలకొంది. మొత్తం 277 మంది ప్లేయర్స్ మెగా ఆక్షన్ లోకి వచ్చారు. ఇందులో 73 స్థానాల కోసం ప్లేయర్స్ పోటీ పడనున్నారు. 194 మంది భారత ప్లేయర్స్ ఉన్నారు. వీరిలో 52 మంది క్యాప్?డ్ ప్లేయర్స్ ఉండగా, 142 మంది అన్ క్యాప్?డ్ ప్లేయర్స్ ఉన్నారు. డబ్ల్యూపీఎల్ జట్లు ముంబై, బెంగుళూర్, గుజరాత్, ఢిల్లీ, యూపీ ఐదు ఫ్రాంచైజీలు తమ జట్టును పటిష్టం చేసుకోవడానికి సిద్ధమయ్యాయి. ఇప్పటివరకు జరిగిన ఈ మెగా ఆక్షన్ లో టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ దీప్తి శర్మకు భారీ ధర లభించింది. యూపీ వారియర్స్ ఈ ఆల్ రౌండర్ ను రూ. 3.2 కోట్లకు కొనుగోలు చేసింది. మెగా ఆక్షన్ కు ముందు ఉమెన్స్ వరల్డ్ కప్‌లో ఆల్‌రౌండ్ షో చూపెట్టిన దీప్తి శర్మకు విమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో నిరాశ ఎదురైంది. ఆమెను యూపీ వారియర్స్ రిటేన్ చేసుకోలేదు. మెగా టోర్నీలో దీప్తి 215 రన్స్, 22 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ద టోర్నీగా నిలిచింది. అలాగే గతేడాది డబ్ల్యూపీఎల్‌లోనూ ప్లేయర్ ఆఫ్ ద టోర్నీగా నిలిచినా ఫ్రాంచైజీ ఆమెపై కరుణ చూపలేదు. అయితే ప్రస్తుతం జరుగుతున్న మెగా ఆక్షన్ లో అదే జట్టు ఈ యూపీ ఆల్ రౌండర్ ను భారీ ధరకు కొనుగోలు చేయడం విశేషం. న్యూజిలాండ్ యంగ్ ఆల్ రౌండర్ అమేలియా కెర్ ను ముంబై ఇండియన్స్ రూ. 3 కోట్ల ధరకు సొంతం చేసుకుంది. కెర్ ను కూడా ముంబై రిలీజ్ చేసి ప్రస్తుతం జరుగుతున్న మెగా ఆక్షన్ లో భారీ ధరకు తీసుకుంది. ఇటీవలే బిగ్ బాష్ లీగ్ లో మెరుపు సెంచరీ చేసిన మెగ్ లానింగ్ ను 1.9 కోట్లకు యూపీ వారియర్స్ దక్కించుకుంది. కెప్టెన్ గా లానింగ్ వరుసగా మూడేళ్లు ఢిల్లీ జట్టును ఫైనల్ కు తీసుకెళ్లినా ఆమెను ఢిల్లీ రిలీజ్ చేసింది. భారత స్పిన్నర్ శ్రీ చరనికి మంచి ధర లభించింది. రూ. 1.3 కోట్లకు ఢిల్లీ క్యాపిటల్స్ ఈ ఆఫ్ స్పిన్నర్ ను దక్కించుకుంది.

సీనియర్ ప్లేయర్, గత సీజన్ లో ఆర్సీబీ జట్టుకు ఆడిన సోఫీ డివైన్ ను రూ. 2 కోట్లకు గుజరాత్ జెయింట్స్ కొనుగోలు చేసింది. ఇంగ్లాండ్ స్టార్ స్పిన్నర్ సోఫీ ఎక్లెస్టోన్ ను కూడా యూపీ వారియర్స్ దక్కించుకోవడం విశేషం. ఆస్ట్రేలియా ఓపెనర్ లిచ్‌ఫీల్డ్ ను కూడా యూపీ వారియర్స్ దక్కించుకుంది. వరల్డ్ కప్ ఫైనల్లో ఇండియాపై సెంచరీ కొట్టిన ఈ ఆసీస్ ఓపెనర్ ను రూ.1.2 కోట్లకు కొనుగోలు చేసింది.

# అప్పటివరకు హెడ్ కోచ్‌ను మార్చే ఆలోచన లేదు: గంభీర్‌కు బీసీసీఐ సపోర్ట్



**హైదరాబాద్ పెన్ పవర్:** స్వదేశంలో సౌతాఫ్రికాపై రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను టీమిండియా 0-2 తేడాతో కోల్పోయిన తర్వాత టీమిండియా హెడ్ కోచ్ గంభీర్ పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. గంభీర్ భారత కోచ్ గా జట్టులోకి రావడంతోనే పరాజయాలు ఎక్కువయ్యాయని తీవ్రంగా తమ నిరాశను వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గౌహతి వేదికగా బుధవారం (నవంబర్ 26) జరిగిన రెండో టెస్టులో సౌతాఫ్రికా చేతిలో టీమిండియా 408 పరుగుల తేడాతో ఘోరంగా ఓడిపోవడంతో టీమిండియా టెస్ట్ భవిష్యత్ డైలమాలో పడింది. దీంతో గంభీర్ ను భారత జట్టు కోచ్ గా తొలగించాలనే డిమాండ్స్ వినిపించాయి. గంభీర్ కూడా తన భవిష్యత్ ను బీసీసీఐ నిర్ణయిస్తుందని షాకింగ్ కామెంట్స్ చేశాడు. తన పదవీకాలంలో సాధించిన విజయాలనూ గుర్తు పెట్టుకోవాలన్నాడు. గంభీర్ కామెంట్స్ పై బీసీసీఐ స్పందించింది. సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్ వైట్ వాష్ తర్వాత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌ను తొలగించే ప్రతిపాదనను తోసిపుచ్చింది. జట్టు పరివర్తన దశలో ఉన్నందున బోర్డు ఎటువంటి నిర్ణయం తీసుకోవడానికి తొందరపడదని బీసీసీఐ అధికారి ఒకరు వెల్లడించారు. సెలెక్టర్లు, జట్టు మేనేజ్‌మెంట్‌తో బోర్డు చర్చలు జరుపుతుందని గంభీర్ ను తొలగించే ఆలోచన లేదని బీసీసీఐ అధికారి అన్నారు. బీసీసీఐ అధికారి మాట్లాడుతూ ఇలా అన్నారు.. "గంభీర్ విషయంలో బీసీసీఐ ఎటువంటి నిర్ణయం తీసుకోవడంలో తొందరపడదు. జట్టు పరివర్తన దశలో ఉంది. ప్రపంచ కప్ దగ్గర పడుతున్నందున ఇప్పుడు కోచ్ ను మార్చే ఉద్దేశ్యం లేదు. గంభీర్ తో ఒప్పందం 2027 ప్రపంచ కప్ వరకు ఉంది. ఆ తర్వాతే అతనిపై నిర్ణయం తీసుకుంటాం. సెలెక్టర్లు, జట్టు మేనేజ్‌మెంట్‌తో బీసీసీఐ మాట్లాడుతుంది". అని బీసీసీఐ అధికారి తెలిపారు.

**సిరీస్ ఓటమి తర్వాత గంభీర్ కామెంట్స్:**

"నా విషయంలో బీసీసీఐ నిర్ణయం తీసుకోవాలి. ఇండియా క్రికెట్ ముఖ్యం, నేను కాదని కోచ్‌గా బాధ్యతలు తీసుకున్నప్పుడే చెప్పా. ఇప్పుడు కూడా అదే మాట చెబుతున్నా. ప్రజలు విజయాలను చాలా త్వరగా మర్చిపోతారు. ఎందుకంటే ఇంగ్లండ్‌లో యువ జట్టుతో ఫలితాలు సాధించిన వ్యక్తిని నేనేనన్న విషయం మర్చిపోయి కివీస్ చేతిలో వైట్‌వాష్‌ను గుర్తు పెట్టుకున్నారు. నేను చాంపియన్స్, ఆసియా ట్రోఫీని కూడా గెలిచిన వ్యక్తిని". అని గౌతీ గుర్తు చేశాడు.

**టెస్టుల్లో గంభీర్ కు బ్యాడ్ రికార్డ్:**

టీమిండియా హెడ్ కోచ్ గా గౌతమ్ గంభీర్ అడుగుపెట్టినప్పటి దగ్గర నుంచి భారత జట్టు టెస్టుల్లో విజయాల కోసం తీవ్రంగా శ్రమిస్తోంది. వైట్ బాల్ ఫార్మాట్ లో అదరగొట్టిన టెస్టుల్లో మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేకపోతుంది. తాజాగా సౌతాఫ్రికాతో ముగిసిన రెండో టెస్టులో ఓటమి తర్వాత గంభీర్ పై విమర్శలు ఎక్కువయ్యాయి. ఇప్పటివరకు గంభీర్ కోచ్ గా భారత జట్టు ఆరు టెస్ట్ సిరీస్ లు ఆడింది. వీటిలో రెండు గెలిచి మూడు ఓడిపోయింది. ఇంగ్లాండ్ తో జరిగిన సిరీస్ సమమైంది. గెలిచిన రెండు సిరీస్ లు కూడా బలహీనమైన బంగ్లాదేశ్, వెస్టిండీస్ లపై కావడంతో గంభీర్ హెడ్ కోచ్ గా ఇప్పటివరకు విఫలమయ్యాడనే చెప్పాలి.

# డబ్ల్యూపీఎల్ వేలం: రూ.1.30 కోట్లు పలికిన తెలుగమ్మాయి శ్రీ చరణి




**హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్ పెన్ పవర్:** మహిళల ప్రీమియర్ లీగ్ 2026 మెగా వేలంలో తెలుగు తేజం, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువ స్పిన్నర్ శ్రీ చరణి సంచలనం సృష్టించింది. ఈ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు రూ. 1.30 కోట్లకు కొనుగోలు చేసింది. ఇది డబ్ల్యూపీఎల్ చరిత్రలో ఆమెకు లభించిన అత్యధిక ధర కావడం విశేషం.గురువారం న్యూఢిల్లీలో జరిగిన ఈ వేలంలో శ్రీ చరణి కోసం ఫ్రాంచైజీలు తీవ్రంగా పోటీ పడ్డాయి. ఆమె బేస్ ప్రైస్ రూ. 30 లక్షలు కాగా, ఢిల్లీ క్యాపిటల్స్, యూపీ వారియర్స్ మధ్య హోరాహోరీ బిడ్డింగ్ జరిగింది. చివరికి ఢిల్లీ ఆమెను దక్కించుకుంది. గత సీజన్‌లోనూ ఢిల్లీ తరఫున ఆడిన ఆమె, కేవలం రెండు మ్యాచ్‌లలో 4 వికెట్లు తీసి అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. ఇదే ఆమె ధర భారీగా పెరగడానికి కారణమైంది.కడప జిల్లాకు చెందిన 21 ఏళ్ల శ్రీ చరణి ఇటీవల భారత జట్టు తరఫున వరల్డ్ కప్ టోర్నీలో 9 మ్యాచ్‌లలో 14 వికెట్లు పడగొట్టింది. కీలకమైన సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లలో ఆమె తన పొదుపైన బౌలింగ్ తో భారత్ విజయంలో కీలక పాత్ర పోషించింది. మరోవైపు, ఈ వేలంలో న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ అమీలియా కెర్‌ను ముంబై ఇండియన్స్ రూ. 3 కోట్లకు కొనుగోలు చేయగా, సోఫీ డివైన్‌ను గుజరాత్ జెయింట్స్ రూ. 2 కోట్లకు సొంతం చేసుకుంది. అయితే, ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ అలిస్సా హీలీ తొలి రౌండ్‌లో అమ్ముడుపోకపోవడం ఆశ్చర్యం కలిగించింది.

# 'దంగల్' రికార్డులను టార్గెట్ చేసారా?

భారతీయ చిత్ర పరిశ్రమలో భారీ వసూళ్లు సాధించిన చిత్రమేది? అంటే అందరికీ గుర్తొచ్చేది %-%దంగల్%-%. అమీర్ ఖాన్ ప్రధాన పాత్రలో నితీష్ తివారీ తెరకెక్కించిన చిత్రం ఏకంగా 2000 కోట్ల వసూళ్లతో సరికొత్త రికార్డు సృష్టించింది. అదీ ఒకే భాగంగా రిలీజ్ అయి అన్ని కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఇండియాలో వసూళ్ల కంటే? చైనా మార్కెట్ నుంచే 1300 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇండియన్ మార్కెట్ నుంచి సాధించింది కేవలం 700 కోట్లు మాత్రమే. రెజ్లింగ్ నేథ్యంలో తెరకెక్కిన సినిమా కావడంతో చైనా ప్రేక్షకులు ఆ చిత్రానికి బ్రహ్మరథం పట్టారు.

**రికార్డులు తిరగ రాసేలా:**

ఇండియన్ బాక్సాపీస్ లెక్కల పరంగా చూస్తే %-%బాహుబలి%-, -%పుష్ప%-% లాంటి చిత్రాలు భారీ వసూళ్లు సాధించిన చిత్రాలుగా కనిపిస్తున్నాయి. వాటి సంగతి పక్కన బెడితే? 2000 కోట్ల రికార్డును తిరగరాసేది మళ్లీ నితీష్ తివారీనేనా అంటే? అవుననే అనాలి. ప్రస్తుతం రణబీర్ కపూర్, సాయిపల్లవి ప్రధాన పాత్రల్లో ఇతిహాసం




%-%రామాయణాన్ని%-% రెండు భాగాలు గా తివారీ తెరకెక్కిస్తోన్న సంగి తెలిసిందే. ఈ సినిమా వందల కోట్లలో ఉంది. ఇప్పటికే మొదటి భాగం రామాయణం షూటింగ్ పూర్తయింది. వచ్చే ఏడాది దీపావళి సందర్భంగా తొలి భాగం రిలీజ్ కానుంది.


**హాలీవుడ్ లో భారతీయ కథలు:**

మొదటి భాగానికి సంబంధించి పోస్ట్ ప్రడక్షన్ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. ఈ కథ కూడా విజువల్ ట్రీట్ గా హైలైట్ అవుతుందని నితీష్ చెప్పుకొచ్చాడు. రెండు సంవత్సరాల కష్టం రిలీజ్ అవుతుందని..తనకి కూడా లోలోపల టెన్షన్ ఉందన్నాడు. మరి ఈ సినిమా బాక్సాఫీస్ స్టామినా ఎంత? 2000 కోట్ల వసూళ్లు రాబట్టే సత్తా ఉందా? అంటే అందుకు అవకాశాలు కనిసిస్తున్నాయి. %-%రామాయణం%-% అంటే భారత్ లోనే కాదు ప్రపంచ దేశాల్లోనూ ఎంతే క్రేజ్ ఉంది. భారతీయ చారిత్రాత్మక అంశాలను ఆధారంగా చేసుకునే హాలీవుడ్ లో కూడా సినిమాలు చేస్తున్నారు.

**మోదీ పర్యటనలు కలిసొచ్చేలా:**

అవతార్ కథలకు స్పూర్తి భారతీయ పుస్తకాలే. భాగవతం, మహాభారతం వంటి వాటికి ప్రపంచ దేశాల్లో ఎంతోప్రత్యే కత ఉంది. అందులోనూ రాముడు..సీత.. అంజనేయుడు.. లంకేశ్వరుడు కథ అంటే? ఎంతో ఆసక్తిగానూ ఉంటుంది. ఆ కథకు విజువల్ ట్రీట్ ఇస్తోన్న చిత్రం కావడంతో? ప్రపంచ దేశాల్లో రామాయణం భారీ ఎత్తున రిలీజ్ ప్లానింగ్ రెడీ అవుతోంది. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించే దేశాల్లో ప్రత్యేకంగా రిలీజ్ చేయనున్నారు. మోదీ అధికారంలోకి రావడంతో భారతీయ హిందు సంప్రదాయాలు మరింత విశ్వవ్యాప్తమయ్యాయి. అది కూడా ఈ సినిమాకు ప్రధానంగా కలిసొచ్చే అంశంగా చెప్పొచ్చు. మరి ఈ అంచనాలను రామాయణం అందుకుంటుందా? లేదా? అన్నది చూడాలి.




Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com